కర్నూలు | నంద్యాల
వార్త
24 అక్టోబర్ 2025 శుక్రవారం పేజీలు 4

## ప్రజా ఉద్యమం.. ప్రజా హక్కు

**: వైయస్సార్సీపి ఇంచార్జ్ బుట్టా రేణుక**

**ఎమ్మిగనూరు రూరల్ అక్టోబర్23 ప్రభాతవార్త:**

ప్రజా ఉద్యమం ప్రజా హక్కు ప్రజలు కోసము తెచ్చిన మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం చాలా బాధాకరమణి వైస్సార్సీపీ ఇంచార్జ్ బుట్టా రేణుక ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నందు విలేకరులు సమావేశం లో గురువారం నాయకులు, కార్యకర్తల సమక్షంలో కోటి సంతకాలు ను ప్రారంభించారు. ఈ సందర్బంగా బుట్టా రేణుక మాట్లాడుతూ ఎమ్మిగనూరు నియోజకవర్గం నందవరం, గోనెగండ్ల, ఎమ్మిగనూరు మండల నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు వాడ వాడ తిరిగి ప్రజలకు మెడికల్ కళాశాల లు ప్రైవేట్ కరణ వలన అవగాహనా కల్పించి కోటి సంతకాలు ను విజయవంతం చేయాలనీ ఆమె పిలుపు నిచ్చారు. మెడికల్ కళాశాల లు ప్రైవేటి కరణ వలన పేద విద్యార్థుల కు డాక్టర్ విద్యను దూరం చేయాలనీ ఉద్యేశం తో కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తున్నారని ఆమె అన్నారు.మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 8000కోట్లు తో 17 మెడికల్ కళాశాల ను తీసుకొని వస్తే కూటమి ప్రభుత్వం దాని ప్రయివేటి కరణ చేయడం చాలా



దుర్మార్గంమైన ఆలోచన అని కాబ్బటి ప్రతి ఒక్క నాయకులు, కార్యకర్తలు సైనికునిలా పోరాడాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమం లో బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠ,వైస్సార్సీపీ నాయకులు మురహరి రెడ్డి, మండల కన్వీనర్ బసిరెడ్డి,గోనెగండ్ల మండల కన్వీనర్ కృష్ణా రెడ్డి,మునిసిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్,పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప,కౌన్సిలర్ లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆదాయానికి గండి కొడితే చర్యలు

**- హొళగుందలో 13 అక్రమ లేఅవుట్‌లను గుర్తించాం**

**- కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు**

**హొళగుంద, అక్టోబరు23, ప్రభాతవార్త;**

ఎలాంటి అనుమతి లేని అక్రమ లేఅవుట్‌లపై చర్యలు తప్పవని కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(కుడా) చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. గురువారం హొళగుంద మండలకేంద్రంలో అనుమతి లేని లేఔట్‌లపై విచారించారు. మండలకేంద్రమైన హొళగుందలో 13 అక్రమ లేఔట్‌లు గుర్తించామని తెలిపారు. అనుమతి లేకుండా లేఅవుట్ వేసి ప్లాట్లు అమ్ముకుంటున్న వారికి నోటీసులు అందజేస్తామన్నారు. నోటీసులు అందుకున్న వారు పది రోజుల్లో కుడా అప్రూవల్ పొందాలని, లేనిపక్షంలో అప్రూవల్ లేని లేఅవుట్లను వేసిన వారిపై కేసులను నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పంచాయతీ కార్యదర్శులు తమతమ పంచాయతీ పరిధిలో అక్రమ లేఔట్లను గుర్తించి వాటిని లే అవుట్లుగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించామన్నారు. ప్రజలు అనుమతి లేని లేఔట్లలో ప్లాట్లు కొని మోసపోవద్దన్నారు. అప్రూవల్ లేని లే అవుట్లలో ప్లాట్లు కొనడం వల్ల తాగునీరు, వీధి దీపాలు, డ్రైనేజీ, బ్యాంకు లోన్ వంటి సదుపాయాలు పొందలేరన్నారు. దీనిపై పంచాయతీ పరిధిలో కరపత్రాలు, గోడపత్రికలు, మైకు ప్రచారాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. నిబంధనల ప్రకారమే ప్లాట్లు ఏర్పాటు చేసి విక్రయాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, సర్పంచ్ తనయుడు పంపాపతి, కుడా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# లింగ నిర్ధారణలకు.. పరోక్ష సహకారం..?

**కర్నూలు జిల్లాలో ఒక స్కాన్ సెంటర్ లో లింగ నిర్ధారణలు చేశారు.. అధికారులు రైడ్ చేసి సీజ్ చేశారు.. అదే గదికి మరోపక్క డోర్ పెట్టి మళ్లీ లింగనిర్ధాలు.. సంవత్సర కాలానికి అధికారులు స్పందించారు.. మళ్లీ సీజ్.. మళ్లీ డోర్ పెట్టి అదే దందా.. ఈ సారి మన జిల్లా అధికారులు దాని వైపు తిరిగి చూడలేదేమో.. ఆ ఒక్క స్కాన్ సెంటర్ లింగ నిర్ధారణల కారణంగా రాయలసీమ, కర్ణాటక జిల్లాల్లో వందల సంఖ్యలో భ్రూణ హత్యలు జరిగాయి. కర్ణాటక రాష్ట్ర అధికారులు స్పందించి మన రాష్ట్రా అధికారులకు ఫిర్యాదు చేశారు. తాజాగా వారు సీజ్ చేశారు. అదేవిధంగా కర్నూలు నగరంలో మరో సెంటర్ సీజ్ చేశారు.. ఆ వ్యవహారాలను మన జిల్లా అధికారులు గుర్తించలేదా.. అసలు గుర్తించే ప్రయత్నమే చేయడం లేదా.. అది కాక స్కాన్ సెంటర్లకు అధికారులు పరోక్షంగా సహకరిస్తున్నారా.. అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.**

- **వందల సంఖ్యలో భ్రూణ హత్యలు**
- **గుర్తించిన కర్ణాటక అధికారులు**
- **మన రాష్ట్ర అధికారుల డెకాయిట్ ఆపరేషన్**
- **జిల్లా అధికారులు విఫలమయ్యారా..**
- **స్కాన్ సెంటర్లతో నెలవారి మంతనాలు..**
- **స్కాన్ సెంటర్ల విజిటింగ్ కు వెళ్తున్న.. అధికారుల అర్హత ఏమిటి..**



**కర్నూలు, అక్టోబర్ 23, ప్రభాతవార్త :**

కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో ఈ మధ్యకాలంలో, కర్ణాటక రాష్ట్ర వైద్యుల ఫిర్యాదు మేరకు మన రాష్ట్ర కమిషనరేట్ నుంచి వచ్చిన అధికారులు డెకాయిట్ ఆపరేషన్ చేసి స్కాన్ సెంటర్ ను సీజ్ చేశారు. ఆ స్కాన్ సెంటర్ ను ఇప్పటికీ సీజ్ చేయడం మూడవ పర్యాయం. సీజైన ప్రతిసారి మళ్లీ ప్రారంభించడం కొన్ని నెలలపాటు యదేచ్చగా లింగ నిర్ధారణలు చేయడం, వివాదాలు ఫిర్యాదు మేరకు మళ్ళీ సీజ్ చేయడం.. మళ్లీ అదే పనులు.. ఒకసారి సీజ్ చేసిన స్కాన్ సెంటర్ రీ ఓపెన్ చేయాలంటే జిల్లా వైద్యశాఖ అనుమతులు కావాలి. అనుమతులు ఇచ్చినప్పటికీ సదరు స్కాన్ సెంటర్ పై ప్రత్యక్ష పర్యవేక్షణతో లింగ నిర్ధారణ జరగకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులదే. ఇక్కడ అలాంటివి ఏమి జరగలేదు. చివరకు పక్క రాష్ట్ర అధికారులు గుర్తించే ఫిర్యాదు చేశారు. లింగ నిర్ధారణ చేసే స్కాన్ సెంటర్లు కర్నూలు జిల్లాలో మరెన్నో ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. తాజాగా కోడుమూరులో సీజ్ చేసిన స్కాన్ సెంటర్ కు ఉమ్మడి అనంత పురం జిల్లాతో పాటు బళ్లారి, సిరిగుప్ప తదితర జిల్లాల నుంచి కూడా స్కానింగ్ కు వస్తారు. అది సదరు స్కాన్ సెంటర్ మార్కెటింగ్ కెపాసిటీ. ఇలా రాయలసీమ జిల్లాలతో పాటు కర్ణాటక సరిహద్దు జిల్లాల్లో ఇప్పటివరకు వేల సంఖ్యలో భ్రూణ హత్యలు జరిగాయని చెప్పవచ్చు. ఇలాంటి స్కాన్ సెంటర్ లపై పక్క జిల్లాల అధికారులకు సమాచారం ఉంది.. చివరకు పక్క రాష్ట్రాల్లోని అధికారులకు కూడా సమాచారం ఉంది.. కానీ సంబంధిత మన జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు మాత్రం సమాచారం లేదని చెప్పాల్సి వస్తోంది. అలాంటి సమాచారం ఉంటే కర్ణాటక రాష్ట్ర అధికారుల కన్నా ముందే మన జిల్లా అధికారులు సదరు స్కానింగ్ సెంటర్ ను సీజ్ చేసేవారు.

కర్నూలు జిల్లాలో స్కానింగ్ సెంటర్లు, లింగ నిర్ధారణలు, భ్రూణ హత్యలకు సంబంధించి ప్రతినెల అధికారులు సమావేశాలు నిర్వహిస్తున్నారు. తీసుకోవలసిన జాగ్రత్తలపై సలహాలు, సూచనలు ఇస్తున్నారు. కానీ తరచుగా స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ చేయడంతో వివాదాలు బయటకు వస్తూనే ఉన్నాయి. గత రెండు నెలల్లో కోడుమూరు లో స్కాన్ సెంటర్ తో పాటు కర్నూలు నగరంలో మరో ఆసుపత్రికి చెందిన స్కాన్ సెంటర్ ను సీజ్ చేశారు. ఆ స్కాన్ సెంటర్లో లింగ నిర్ధారణ మేరకు అబార్షన్ చేయించడంతో ఒక మహిళ మృతి చెందింది. ఆ విషయం నంద్యాల జిల్లా అధికారులు కర్నూలు జిల్లా అధికారులకు..

• వివరాలు 2లో

## శ్రీశైలం మల్లన్న హుండి ఆదాయం రూ.4.08 కోట్లు



**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబరు23, ప్రభాతవార్త**

శ్రీశైలం మల్లన్నక్షేత్రం హుండి లెక్కింపులు గురువారంనాడు జరిగాయి. ఈక్రమంలోనే హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.4,08,69,958/-ల నగదు రాబడిగా లభించింది.కాగా ఈ హుండీల రాబాడిని భక్తులు గత 35 రోజుల్లో సమర్పించడం జరిగింది.ఈ నగదుతో పాటు 639గ్రాముల 500 మిల్లిగ్రాముల బంగారం,3కేజీల 480 గ్రాముల వెండి లభించాయి.అదేవిధంగా 363-యుఎస్ఏ డాలర్లు, 30-యుఏఈ దిర్హమ్స్, 1-కువైట్ దినార్, 5-సౌదిరియాల్స్,1-కత్తార్ రియాల్స్, 62 సింగపూర్ డాలర్లు, 40-కెనాడియన్ డాలర్లు, 20-ఇంగ్లాడు పౌండ్స్, 27-మలేషియా రింగిట్స్, 200-ఓమన్ బైసా,6,20,000-కొరియా ఓన్స్ మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి.పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఈవో ఎం.శ్రీనివాసరావు,పలువురు శాఖాధి పతులు,ఆయా విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.



## విద్య, వైద్యంపై.. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

**- హాలహర్విలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విరుపాక్షి**

**- బాపురంలో పది టీడీపీ కుటుంబాలు వైఎస్సార్సీపీలోకి చేరిక**



**హాలహర్వి, అక్టోబరు23, ప్రభాతవార్త;**

ప్రజలకు విద్య, వైద్యం అందించాలన్న అంశాలపై కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి విమర్శించారు. గురువారం మండలకేంద్రమైన హాలహర్వి, గూళ్యం, బాపురం గ్రామాల్లో ఆయన పర్యటించారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణను నిరసిస్తూ వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయం పిలుపు మేరకు చేపడుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రతి నిరుపేద కుటుంబాల్లో వైద్య విద్యను అభ్యసించేందుకు వీలుగా ఉండేలా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 17 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశారన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసేందుకు సన్నాహాలు చేస్తోందని విమర్శించారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేస్తే నిరుపేద విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతుందన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ విషయాన్ని ప్రతి గ్రామంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రతి గడపకు వెళ్లి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో జరిగే నష్టాన్ని, కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించాలన్నారు. దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రలో ప్రజల కష్టాలను గుర్తించి వారికి ఆరోగ్యశ్రీ వైద్యం, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా ఉన్నత విద్య అందించారని గుర్తు చేశారు. ఆయన తనయుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కాగానే ఆరోగ్యశ్రీ పథకంలో సమూల మార్పులు తీసుకొచ్చి రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం అందేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అయితే ఆరోగ్యశ్రీ పథకాన్ని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను గుర్తించి ప్రజలు కూటమి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలన్నారు. అనంతరం కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామిరెడ్డి, వైస్ ఎంపీపీ నాగేష్, మాజీ ఎంపీటీసీ తిమ్మప్ప, వైఎస్సార్సీపీ నాయకులు బాపురం చెన్నప్ప, నాగన్నగౌడ్, వీరభద్రగౌడ్, గూళ్యం వీరేశప్ప, బజారప్ప, క్రిష్ణమూర్తి, నాగ, ఎంపీటీసీ గోపాల్, దిబ్బలింగ, గోపాలకృష్ణ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

**- టీడీపీ నాయకులు వైఎస్సార్సీపీలోకి చేరిక :**

బాపురం గ్రామంలో టీడీపీ నాయకులు బసిరెడ్డి, గూళ్యం చంద్ర, సూగన్నగౌడ్, ఉమేష్‌లతో పాటు పది కుటుంబాలు ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే విరుపాక్షి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ అభివృద్ధి కోసం, గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# రుచికరమైన ఆహారం అందించాలి : జిల్లా కలెక్టర్

**కర్నూలు, అక్టోబర్ 23, ప్రభాతవార్త :**

జిల్లాలోని ఎన్టీఆర్ అన్న క్యాంటీన్‌ల ద్వారా ప్రజలకు రుచికరమైన, నాణ్యమైన భోజనం అందించాలన్నది జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆదేశం. గురువారం ఉదయం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "ఎన్టీఆర్ అన్న క్యాంటీన్‌లలో టిఫిన్, భోజన నాణ్యతపై ప్రభుత్వం ఐవీఆర్ఎస్ వ్యవస్థ ద్వారా ప్రజల అభిప్రాయాలను సేకరిస్తోంది. అందులో ఏవైనా లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పరిశుభ్రతతో పాటు రుచికరమైన భోజనం అందించేలా చూడాలి," అని సూచించారు. మున్సిపల్ కమిషనర్లు ప్రతిరోజూ అన్న క్యాంటీన్‌లను తనిఖీ చేసి నాణ్యతను పరిశీలిస్తున్నట్లు వివరించారు. అయితే ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్‌లో గుర్తించిన శానిటేషన్ లోపాలపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తక్షణమే పారిశుధ్య చర్యలు తీసుకోవాలని, అన్న క్యాంటీన్‌లలో శుభ్రత, ఆహార నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆమె ఆదేశించారు. తరువాత ఇస్కాన్ హరే కృష్ణ మిషన్ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "జనాభిప్రాయాల ప్రకారం సాంబారు చిక్కగా లేకపోవడం, కొద్దిగా కారంగా ఉంటే రుచికరంగా ఉంటుందని, కూరల్లో కాయగూరలు తక్కువగా ఉన్నాయని సూచనలు వచ్చాయి. వీటిపై వెంటనే చర్యలు తీసుకుని ప్రజలకు మరింత రుచికరమైన భోజనం అందించాలి," అని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఆదోని మున్సిపల్ కమిషనర్ కృష్ణ, ఎమ్మిగనూరు కమిషనర్ గంగిరెడ్డి, గూడూరు ఇంచార్జ్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.





# నల్లమలలో..నిఘా..!

- **నాటుతుపాకులతో వన్యప్రాణుల వేటగాళ్లపై పోలీసు, అటవీశాఖ నిఘా**
- **మూడు శాఖలు త్వరలోనే నల్లమలలో జలడపట్టేందుకు ప్రణాళిక**
- **నేరాలను అరికట్టే విదంగా ఆధునిక టెక్నాలాజితో వ్యుహం**
- **శ్రీశైలం - నాగార్జునసాగర్ టైగర్ రిజర్వు పరిధిలో పాతనేరస్తుల కదలికలపై నిఘా..**



**నల్లమల అటవీ ప్రాంతంలో జరిగే స్మగ్గరుల వేటను అరికట్టే విదంగా అటవీశాఖ, ఎక్సైంజ్, పోలీసుశాఖల ఆధ్వర్యంలో దాడులు విస్తృతంగా కొనసాగించే విదంగా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు విశ్వసనీయమైన సమాచారం. ఆత్మకూరు, మార్కాపురం, గిద్దలూరు, నంద్యాల, డివిజన్‌ల పరిధిలో వన్యప్రానుల వేటగాళ్లు నాటు తుపాకులతో వేటకు వెళ్లే విషయాలను అటవీశాఖ అధికారులు రహస్య నివేదికలు సిద్ధం చేసుకున్నట్లు ముఖ్యమైన సమాచారం.**




**ఆత్మకూరు, అక్టోబర్23, ప్రభాతవార్త:**

ఆత్మకూరు వన్యప్రాని డివిజన్ పరిధిలోని పలు గ్రామాలలో నివశించే పాత అటవీ స్మగ్లర్లు, వేటగాళ్ల కదిలికలపై ఎప్పటికప్పుడు సమాచారం సేకరించే విదంగా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు మరో విశేషం. ఆత్మకూరు డివిజన్ పరిధిలోని వెలుగోడు, బైర్లూటి, నాగులూటి, శ్రీశైలం, ఆత్మకూరు రేంజ్‌ల పరిధిలో నాటుతుపాకులతో వేటగాళ్ళు, వన్యప్రానులను..

• వివరాలు 2లో

**ఈ విషయంపై ఎస్ఎస్టిఆర్ నంద్యాల సర్కిల్ ఫీల్డ్ డైరెక్టర్ బి.విజయ్‌కుమార్ ఐఎఫ్ఎస్‌ను ప్రభాతవార్త చరవాణి ద్వారా సమాచారం కోరగా...**



ఎస్ఎస్టిఆర్ సర్కిల్ పరిధిలో అటవీ ప్రాంతం లో జరిగే నేరాలు, స్మగ్లింగ్, అక్రమ వేటను నియంత్రించే విదంగా ఇది వరకే రాష్ట్ర ఉన్నత అధికారులతో చర్చించి త్వరలోనే దాడులు చేసే విదంగా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామని అన్నారు. నల్లమల అటవీ ప్రాంతంలోని నంద్యాల సర్కిల్ పరిధిలో నెలకొన్న పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచి అడవిలో ఉచ్చులతో వేటాడే స్మగ్లరులను పట్టుకునే విదంగా ప్రణాళికలు రూపొందించామని అన్నారు. నల్లమల అటవీ ప్రాంతంలో నాటు తుపాకులతో వన్యప్రానులను వేటాడుతున్నారనే సమాచారం మా దృష్టికి రావడంతో వన్యప్రానుల సంరక్షణ కోసం సాంకేతిక టెక్నాలాజితో అడవిలో ప్రతి రోజు అటవీశాఖ సిబ్బందితో డ్రోన్ కెమెరాలతో అన్వేషణ చేస్తున్నామని ఎస్ఎస్టిఆర్ నంద్యాల సర్కిల్ పీల్డ్ డైరెక్టర్ బి.విజయ్‌కుమార్ ఐఎఫ్ఎస్ బుధవారం ప్రభాతవార్తతో చరవాణి ద్వారా పలు విషయాలు తెలియజేశారు.

## ఆకస్మికంగా తనిఖీ..

**: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి**

**కర్నూలు అక్టోబర్ 23 ప్రభాతవార్త ప్రతినిధి :**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా జడ్జి జి. కబర్ధి సూచనల మేరకు కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి గురువారం కర్నూలు కలెక్టర్ ఆఫీస్ నందు గల ప్రభుత్వ బి.సి., ఎస్. సి, ఆనంద నిలయం హాస్టల్స్ ను ఆకస్మికంగా సందర్శించి ఆ హాస్ట ల్స్ లోని సౌకర్యాలు, ఆహారం నాణ్యత, పరిశుభ్రతను పరిశీలించి వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకొన్నారు. పిల్లల రక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు. అధిక వర్షాల కారణంగా హాస్టల్ లో పిల్లలు తాగే డ్రింకింగ్ వాటర్ పరిశుభ్రంగా ఉండాలని అలాగే సీజనల్ వ్యాధులు రాకుండా మెడికల్ కిడ్స్ అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. సాయంత్రం పూట వారికి అందించే స్నాక్స్ ను విద్యార్థులతో కలిసి జడ్జి గారు తిని విద్యార్థులతో ఇంటర్ యాక్ట్ కావడం జరిగింది . జిల్లా న్యాయ సేవ కర్నూలు వారి ఆధ్వర్యంలో పిల్లల మనోవికాసం కొరకు మూడు హాస్టళ్లకు సప్లై చేసిన మూడు టీవీలను సరైన రీతిలో విద్యార్థులు ఉపయోగిస్తున్నార లేదా అనీ పరిశీలించారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించారు. ఏవైనా లోపాలు ఉంటే వాటి మీద అవసరమైన చర్యలు తీసుకోవడానికి సంబంధిత ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొనివేళతాము అని తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు ఉచిత న్యాయ సహాయం కోరువారు లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నంబర్ 15100 ఉపయోగించుకోవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు, బి సి, యస్ సి, ఆనంద నిలయం హాస్టల్స్ వార్డెన్స్ సులోచన, శైలజ,రజని పాల్గొన్నారు.



# విద్యార్థులకు చదువుతోనే.. ఉజ్వల భవిష్యత్ సాధ్యం..!

**– పట్టుదలతో చదివి ఉన్నతంగా ఎదగాలని పిలుపు**
**– సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ మరియు మాస్టర్ మోటివేటర్ కె.గౌతమి**



**ఆదోనిటౌన్, అక్టోబరు23, ప్రభాతవార్త;** విద్యార్థులకు చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని, పట్టుదలతో చదివి ఉన్నతంగా ఎదగాలని సాఫ్ట్ స్కిల్ ట్రైనర్, మాస్టర్ మోటివేటర్ కె.గౌతమి పిలుపునిచ్చారు. ఆదోని పట్టణంలోని శారదానికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో 9, 10వ తరగతి విద్యార్థులకు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు సాఫ్ట్ స్కిల్ ట్రైనింగ్ మరియు మోటివేషన్ తరగతులను హెచ్ఎం వరప్రసాద్ ఆధ్వర్యంలో ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా సాఫ్ట్ స్కిల్ ట్రైనర్, మాస్టర్ మోటివేటర్ కె.గౌతమి మాట్లాడుతూ విద్యార్థుల ఉత్తమ భవిష్యత్‌కై వినూత్నంగా సరికొత్త ఆవిష్కరణలతో సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడేలా విద్యార్థులు వారి లక్ష్యంవైపు అడుగులు వేసేలా అనుకున్న గమ్యాలను అధిరోహించేలా నేటి పోటీ ప్రపంచంలో ఒత్తిడికి గురికాకుండా ఉండడానికి కావాల్సిన జీవిత నైపుణ్యాలను వివరిస్తామన్నారు. విద్యార్థులలకు చక్కగా సాఫ్ట్ స్కిల్స్‌ను వివరించారు. విద్యార్థులు ఎన్నో చక్కని విషయాలను నేర్చుకున్నారు. ఆత్మ విశ్వాసం స్వీయ అభివృద్ధి, సాధికారత ప్రక్రియ ద్వారా విద్యార్థులకు, మార్గనిర్దేశం, ఇంటర్ యాక్టివ్ సెషన్‌లో నిజ జీవిత ఉదాహరణలు, ఇంటర్ పర్సనల్ స్కిల్స్ లీడర షిప్ క్వాలిటీస్ పాజిటివ్ యాటిట్యూడ్ తదితర అంశాలపై విశ్లేషనతో విద్యార్థులకు మంచి స్ఫూర్తిని, ఆత్మవిశ్వాసాన్ని నింపాయని హెచ్ఎం వరప్రసాద్ తెలిపారు. ట్రైనింగ్ సెషన్ చక్కగా సాఇందని, అభినందిస్తూ ఇలాంటి మోటివేషనల్ క్లాసెస్ ద్వారా పిల్లల్లో సరికొత్త ఆలోచనలు వస్తాయన్నారు.



## లింగ నిర్ధారణలకు.. పరోక్ష సహకారం..?

**(మొదటి పేజీ తరువాయి ) :** ఫిర్యాదు చేయడంతో కర్నూలు జిల్లా అధికారులు కళ్లు తెరిచారు. కానీ కర్నూలు జిల్లా అధికారులు మాత్రం స్వయంగా తనిఖీలు చేసి లింగ నిర్ధారణలను గుర్తించిన దాఖలాలు లేవు. ఈ రెండు విషయాలలో సమాచారం ఇతర జిల్లాలకు చెందిన అధికారుల నుంచి రావడం గమనార్హం. కర్నూలు జిల్లా అధికారుల తనిఖీల్లో కానీ, వారి పరిశీలనలో కానీ ఎలాంటి విషయాలు గుర్తించ లేదు. అంటే తనిఖీలు కేవలం నామమాత్రంగానే చేస్తున్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో స్కానింగ్ సెంటర్లను పర్యవేక్షణ చేసే డెమో విభాగంపై ఇప్పటికే చాలా పర్యాయాలు విమర్శలు వచ్చాయి. పలుమార్లు మీడియాలో కథనాలు కూడా వచ్చాయి. కాగా జిల్లాలోని స్కానింగ్ సెంటర్ లను నెలవారి మంతనాలతో చూసి చూడనట్లు వదిలేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. అంతేగాక అస్సలు స్కానింగ్ సెంటర్లను పరిశీలించాల్సింది.. మెడికల్ నాలెడ్జి ఉన్న అదికారులా లేక ఏమాత్రం మెడికల్ నాలెడ్జి లేని నాన్ మెడికల్ అధికారులా అనే విషయంపై కూడా చర్చ జరుగుతుంది. అంటే డెమో విభాగం నుంచి నాన్ మెడికల్ అధికారులు స్కాన్ సెంటర్లను నెలనెలా మానిటర్ చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే అసలు మెడికల్ అధికారులు పర్యవేక్షిస్తుంటే.. నాన్ మెడికల్ అధికారులను ఎలా వెళ్ళనిస్తారు అనే ప్రశ్న వినిపిస్తోంది. ఏది ఏమైనా జిల్లాలో స్కాన్ సెంటర్ల పనితీరుపై పరిశీలన పూర్తిగా కొరబడిందని చెప్పవచ్చు. అదేవిధంగా ఆసుపత్రుల పనితీరుపై కూడా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పర్యవేక్షణ లేదని చెప్పవచ్చు. అంటే యధా రాజా.. తథా ప్రజా అన్న తీరుగా స్కాన్ సెంటర్లు, ఆసుపత్రిలు బాగా పనిచేస్తున్నాయి.. మేం బాగా ఉద్యోగాలు చేస్తున్నాం.. అనే ధోరణిలో ముందుకు సాగుతున్నారు. వివరణ ఈ విషయంపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖలోని డెమో విభాగం అధికారి ప్రకాష్ రావును ప్రభాతవార్త వివరణ కోరగా.. తాను కొత్తగా ఛార్జ్ తీసుకున్నానని చార్జి తీసుకున్నప్పటి నుంచి ప్రధానమంత్రి పర్యటన బిజీలో ఉన్నానని చెప్పారు. స్కాన్ సెంటర్ల తనిఖీల విషయంలో ప్రశ్నించగా ఎవరు వెళ్తున్నారు.. ఎవరు వెళ్లాలి అనే విషయాలను పరిశీలిస్తామన్నారు. అవసరమైన మార్పులు తీసుకుంటామని వివరణ ఇచ్చారు.

## నల్లమలలో..నిఘా..!

**(మొదటి పేజీ తరువాయి ) :** వేటాడుతున్న సమాచారం పోలీసులు అన్ని విదాలుగా కేసుకు సంబందించిన వివరాలను ముమ్మరంగా దర్యాప్తు చేపట్టారు. వీటితో పాటు అటవీశాఖలో నాటుసారా తయారి బట్టీలను నిర్వహిస్తున్న అక్రమార్కులపై ఎక్సైంజ్‌శాఖ ఆధ్వర్యంలో బట్టీలను ధ్వంశం చేసే విదంగా ప్రత్యేక చొరవ తీసుకొనున్నారు. అతి త్వరలోనే అడవి ప్రాంతంలో జరిగే అక్రమ వ్యాపారాలపై పోలీసు, అటవీశాఖ, ఎక్సైంజ్ అధికారుల సమక్షంలో దాడులను కొనసాగించనున్నట్లు సమాచారం. నల్లమల అటవీ ప్రాంతంలో వన్యప్రానులకు పొంచిఉన్న ప్రమాదంగా గుర్తించిన అధికార యంత్రాంగం స్మగ్లర్లు, వేటగాళ్ల, కదలికలపై నిఘా ఉంచి రాత్రివేళ సమయంలో విద్యుత్ తీగలకు ఉచ్చులు వేస్తున్న గ్యాంగ్‌ను పట్టుకునే విదంగా డ్రోన్‌కెమెరాల ద్వారా అన్వేషణ చేపడుతున్నట్లు రహాస్య సమాచారం. నల్లమల అడవులు దేశంలోనే ఎంతో ప్రసిద్ది చెందింది. ఈ అడవులో నివశించే వన్యప్రానుల సంరక్షణ కోసం అనేక చట్టాలు ఏర్పాటు చేసి పర్యావరణం, వన్యప్రానుల సంరక్షణ చేసే విదంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయాల నిధులను ఖర్చు చేయనున్నాయి. నేటికి అడవి గ్రామీణ ప్రాంతాలలో వన్యప్రానులను ఏదోఒక చోట వేటాడుతూ వాటి మాంసంతో జోరుగా విక్రయాలు కొనసాగిస్తునే ఉన్నారు. అడవిలో జరిగే స్మగ్లింగ్, వేటగాళ్లను అరికట్టే విదంగా 3శాఖల ఆధ్వర్యంలో నంద్యాల ఎస్ఎస్‌టిఆర్ సర్కిల్ పరిధిలో విస్తృతంగా దాడులు చేసే విదంగా 3శాఖల అధికారులు ప్రణాళికలు సిద్దం చేసుకున్నట్లు సమాచారం.

## హత్య కేసు నిందితున్ని త్వరలోనే పట్టుకుంటాం

**– సిఐ మధుసూధనన్‌రావు**

**వెల్దుర్తి, అక్టోబర్ 23, ప్రభాతవార్త :**



హత్య కేసు నిందితున్ని త్వరలోనే పట్టుకుంటామని వెల్దుర్తి సర్కిల్ సిఐ మధుసూధనన్‌రావు తెలిపారు.వెల్దుర్తి పట్టణంలోని ఐజినగర్‌లో బుధవారం ఉజ్మా(36) అనే వివాహిత మహిళ తన ఇంట్లోనే హత్యకు గురైన విషయం తెలిసిందే.ఈ హత్యకు సంబంధించి మృతురాలి తల్లి నుర్జాహాన్ తమకు వెల్దుర్తికి చెందిన సుంకం మున్నాపై అనుమానం ఉందని ఫిర్యాదు చేయడంతో అతనిపై కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు సిఐ మధుసూధన్‌రావు, ఎస్సై అశోక్‌లు తెలిపారు.హత్యజరిగిన ప్రదేశాన్ని సిఐ, ఎస్సైలు పరిశీలించి ఆ ప్రాంతంలో ఉన్న కాలనీవాసులతో వివరాలను సేకరించారు.నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టామన్నారు.మృతురాలి తల,చేతులు నరకబడి తీవ్ర రక్తగాయాలతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మరణించినట్లు తెలిసింది.వెల్దుర్తి సిహెచ్‌సిలో వైద్యులు,వైద్యసిబ్బంది హత్యకు గురైన ఉజ్మా మృతదేహాన్ని మార్చురీలో పోస్టుమార్టం నిర్వహించారు.అనంతరం ఆమె మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు.కుటుంబసభ్యులు సంప్రదాయపద్ధతిలో ప్రార్థనల ముస్లిం స్మశాన వాటికలో అంత్యక్రియలు చేశారు.తలగిసి రెండు సంవత్సరాలు అయినప్పటికి కూటమి ప్రభుత్వం నూతన పిఆర్సీ కమీషన్ నియమించకపోవడం బాధకరమని తక్షణమే నూతన పిఆర్‌సి కమీషన్ ఏర్పాటు చేసి 30శాతం మధ్యంతర భృతి చెల్లించాలని, ధీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలను తక్షణమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

## ఎడతెరిపిలేని వర్షానికి కూలిన ఇల్లు

**– ఆదుకోవాలని తహాశీల్దార్‌కు వినతి**

**బనగానపల్లె, అక్టోబరు 23, ప్రభాతవార్తః**



తుఫాన్ ప్రభావతంతో బుధవారం తెల్లవారుజాము నుండి ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షానికి మండల పరిధిలోని అప్పలాపురం గ్రామానికి చెందిన షేక్ ఖాదర్ బి ఇల్లు కూలిపోయింది. మట్టిమిద్దె కావడంతో వర్షానికి తడిసికూలింది. కూలుతున్న సమయంలో ఖాదర్ బి బయటకు రావడంతో ఆమెకు అపాయం తప్పింది. అయితే ఉన్న ఇల్లు వర్షానికి కూలిపోవడంతో ఖాదర్‌బికి నిలువ నీడలేకపోయింది. భర్త షేక్ చిన్నజాఫర్ ఇదివరకే మరణించడంతో ఖాదర్ బి ఒంటరిగా జీవిస్తుంది. ఇల్లు కూలడంతో ఇంట్లో ధాన్యం, బట్టలు తడిసి పోయాయని తమను ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె గురువారం తహాశీల్దార్ బత్తుల నారాయణరెడ్డికి వినతి చేసుకున్నారు.

## రాయల్ పీపుల్స్ ఫ్రంట్ అధ్యక్షులుగా అశ్వత్థామ

**నందికొట్కూరు, అక్టోబరు 23, ప్రభాతవార్త :**



రాయల్ పీపుల్స్ ఫ్రంట్ నందికొట్కూరు అధ్యక్షులుగా చెర్కుచెర్ల గ్రామానికి చెందిన అశ్వత్థామ నియమితులైనట్లు ఆర్.పి.ఎఫ్.వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు రెడ్డి శేఖర్ రాయల్ తిరుమలశెట్టి ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని బలిజ కాపు తెలగ ఎంటరులకు అండగా ఉండేందుకు ఆర్.పి.ఎఫ్. ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. త్వరలోనే నియోజకవర్గంలో జిల్లా ముఖ్య కేంద్రాలలో కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.నియోజకవర్గంలో బలిజలు ఎదుర్కోంటున్న సమస్యలపై చర్చించేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు అశ్వత్థామ తెలిపారు.

## ఆరోగ్యశ్రీ వైద్య సేవలను పునరుద్ధరించాలి - సిపిఎం

**ఆత్మకూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త :**




ఆరోగ్య శ్రీ వైద్య సేవలు నిలిచిపోయి రోగుల ప్రాణాలు ప్రమాదంలో పడ్డాయని వారి కుటుంబాలు తీవ్ర ఆందోళన చెందుతున్నాయని ఆరోగ్యశ్రీ బకాయిలు వెంటనే చెల్లించి వైద్యసేవలు పునరుద్దరించాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి రణదీర్ అన్నారు. గురువారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేసి అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ సేవలకు సంబందించిన రూ.2700కోట్లు బకాయిలను ప్రవేట్ ఆసుపత్రులకు చెల్లించడంలో విఫలమైందన్నారు. దీంతో అక్టోబర్ 10వతేది నుంచి ప్రవేట్ అస్పత్రులు ఆరోగ్యశ్రీ సేవలను నిలుపుదల చేయడంతో పేదలు, కార్మికులు, గర్బణీలు, కిడ్నీ రోగులు ప్రవేట్ ఆసుపత్రులో నగదు చెల్లించి ఖరిదైన వైద్యం చేయించుకునే స్తోమత లేక తలకు మించిన అప్పులు చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించి ఆసుపత్రుల యాజమాన్యలతో చర్చించి పేదలకు వైద్యసేవలు నిరంతరాయంగా కొనసాగించే విదంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సామన్న, మాబాష, రామ్‌నాయక్, ఇస్మాయిల్, కిరణ్, శీలార్, పుల్లయ్య, రాముడు, శ్రీను, పాల్గోన్నారు.

## షేక్షావలి, షాషావలి దర్గాలో ప్రత్యేక ఫాతేహా

**హొళగుంద, అక్టోబరు 23, ప్రభాతవార్త;**



మండలంలోని ఎల్లార్తి గ్రామంలో వెలిసిన రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన షేక్షావలి, షాషావలి దర్గాలను గురువారం భక్తులు దర్శించుకుని ప్రత్యేక ఫాతేహాల్ సమర్పించారు. దర్గాలో మొక్కులు చెల్లించుకోవడానికి జిల్లా నుంచేగాకుండా కర్ణాటక, తెలంగాణ తదితర దూర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దర్గా నిర్వాహకుడు షాపీర్‌కాన్ దర్గాకు వచ్చే భక్తుల కోసం అన్నదానం ఏర్పాటు చేశారు. అలాగే గురువారం సందర్భంగా హొళగుందలో సాయిబన్న, చిణిగితాత దర్గాలు, షిర్డీ సాయిబాబా ఆలయాలను భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**పాములపాడు, అక్టోబరు 23, ప్రభావార్తః**



నవంబర్ 17, 18 తేదిల్లో బేతంచెర్లలో జరిగే సిఐటియు మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు యేసురత్నం, మండల అధ్యక్ష కార్యదర్శులు శివలక్ష్మీ, మేకల రాజులు కోరారు. వారు మాట్లాడుతూ కార్మికులు వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులంతా జిల్లా మహా సభలను విజయవంతం చేయాలన్నారు. మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామిలను నేరవేర్చకపోగా ప్రభుత్వ పరిశ్రమలను ప్రైవేట్‌పరం చేస్తున్నారన్నారు. బ్యాంకులు, రైల్వే, విమానయాన పోర్టులు, గిడ్డంగి సంస్థలు, పెద్ద పరిశ్రమలు సైతం ప్రైవేట్‌పరం చేస్తు ప్రభుత్వరంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. నిరుద్యోగులు, కార్మికులు, ప్రజల సంక్షేమం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పట్టడం లేదన్నారు. వివిధ రంగాల్లో పనిచేస్తున్న స్కీమ్ వర్కర్లు అంగన్‌వాడీ, ఆశా, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, మధ్యాహ్నభోజన కార్మికులు ఏళ్ళతరబడి పనిచేస్తున్నప్పటికి కనీస వేతనాలు ఇవ్వడం లేదన్నారు. కనీస వేతనం ఇవ్వాలని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

## మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జిని.. కలిసిన సురేష్‌నాయుడు

**– మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చిన టీడీపీ ఇన్‌చార్జి**
**: పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపు**

**కౌతాళం రూరల్, అక్టోబరు 23, ప్రభాతవార్త ;**



నూతనంగా కౌతాళం మండలాధ్యక్షులుగా ఎన్నికైన సురేష్‌నాయుడు గురువారం మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి, మంత్రాలయం సొసైటీ చైర్మన్ ఎన్.రామకృష్ణారెడ్డిలను కలిసి శాలువా, పూలమాలలతో సన్మానించారు. శాలువా, పూలమాలలు వేసి సన్మానించారు. టీడీపీ ఇన్‌చార్జి మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు నూతనంగా ఎన్నికైన కౌతాళం మండలాధ్యక్షులు చిత్తశుద్ధితో సేవ చేయాలన్నారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండలస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే తనదృష్టికి తీసుకురావాలన్నారు. వచ్చే స్థానిక సంస్థాగత ఎన్నికల్లో విజయం దిశగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. పదవులు పొందిన వారు అందరూ అన్ని వర్గాలను కలుపుకుని ముందుకు సాగాలన్నారు. పార్టీ కార్యక్రమాల్లో అందరూ మంచిగా సాగాలన్నారు. ఈ సందర్భంగా కౌతాళం టీడీపీ మండలాధ్యక్షులు చూడి సురేష్‌నాయుడు, ఉపాధ్యక్షులు కురువ వీరేష్, జనరల్ సెక్రటరీ వల్లూరి పట్టాభి (చిన్న అన్న, క్యాంపు), ఆర్గనైజింగ్ సెక్రటరీ సాద్రి బసవరాజు, నాగేంద్రరెడ్డి (గుండప్ప), బంటకుంట, కూరవి నాగిరెడ్డి (సులేకేరి), మండల కార్యదర్శిగా సన్నప్ప(చూడి), మాణిక్‌బాషా (కుంటనహాల్), ఈరన్న (పోతులయ్య, ఉరుకుంద), మండల కోశాధికారిగా రామన్నగౌడ్(మరళి)లను వారు శాలువా వేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో సతీష్‌నాయుడు, టీబీ ఎల్ఎల్‌సీ చైర్మన్ టిప్పుసుల్తాన్, అడివప్పగౌడ్, సింగిల్ విండో చైర్మన్లు అల్లూరి వెంకటపతిరాజు, మారెప్ప, రామలింగ, టౌన్ అధ్యక్షులు డా.రాజానంద్, లక్కే గోవిందు, ఈరన్న, గిరి, ముక్కన్న, బసవరాజు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, టీడీపీ, ఐటీడీపీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని ఎన్ఎంయూఏ నాయకుల ధర్నా..!

**ఆదోనిలీగల్, అక్టోబరు 23, ప్రభాతవార్త;**



ఆదోని పట్టణంలోని ఆర్టీసీ డిపో ముందు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ (ఎన్ఎంయూఏ) నాయకులు రెండోరోజు గురువారం ధర్నా చేపట్టారు.ఎన్ఎంయూఏ డిపో ప్రెసిడెంట్ ఎల్.బసవరాజు, గ్యారేజ్ వైస్ ప్రెసిడెంట్ ఏజెస్, డిపో కార్యదర్శి టి.రామలింగప్ప మాట్లాడుతూ చాట్ కౌన్సెలింగ్ చేయాలన్నారు. రద్దు చేసిన బెంగళూరు సర్వీసులను యధావిధంగా నడపాలన్నారు. ట్రాఫిక్ ఇన్‌చార్జిని మార్చాలన్నారు. గ్యారేజ్ సమస్యలు, ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. హొళగుంద మీదుగా తిరిగే సర్వీసులను రోడ్డు బాగా లేనందువల్ల ఆలూరు–ఎల్లార్తి మీదుగా హొళగుంద బస్సు సర్వీసులను నడపాలన్నారు. గురువారం కూడా ఈ ధర్నా చేపడతామన్నారు. నాయకులు నాగరాజు, ఖాతాల సాహెబ్, కాజాహుసేన్, బాలకృష్ణ, హేమలత, మీనాటఇ, లక్ష్మి, గాయత్రి, హనుమంతు, అబ్దుల్లా పాల్గొన్నారు.

## ఆకాల వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**గోనెగండ్ల, అక్టోబరు 23, ప్రభాతవార్త :**



ఆకాల వర్షాల కారణంగా గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలు,రైతులు అప్రమత్తంగా ఉండాలి అలాగే తహశీల్థార్ రాజేశ్వరి కోరారు.గురువారం రాజేశ్వరి మాట్లాడుతూ ఈశాన్య రుతుపవనాల కారణంగా భారీ వర్షాల కురియనున్నాయని వాతవరణ శాఖ ప్రకటించింది. కావున రైతులు, ప్రజలు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.గాజులదిన్నె ప్రాజెక్టులో నీటి మట్టం 376.70 మీటర్లు ఉంది.కావున జీడీపీ అధికారులు హంద్రీనదికి నీటి విడుదల చేస్తున్నారు.కావున పరివాహాక గ్రామాలైన గాజులదిన్నె, ఐరన్‌బండ, నేరుడుప్పల, పల్లిగు ఒడ్ల, లింగందిన్నె, గ ంజహళ్లి, హెచ్ కైరవాడి,పుట్టపాశం,వేముగోడు,తిప్పనూరు,ఒంటెడుదిన్నె,ఎర్రబాడు గ్రామాలకు చెందిన రైతులు, ప్రజలు, మహిళలు, పిల్లలు నీటి పరివాహక ప్రాంతాలకు వెళ్లారాదరన్నారు.రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. పోలాలకు వెళ్ల రాదని,నానిన మట్టి మిద్దేలలో నివాసం ఉండరాదన్నారు.అలాగే మహిళలు హంద్రీనదిలో బట్టలు ఉతికేందుకు,పిల్లలు ఈతకు వెళ్లరాదని తెలిపారు.

## ఎపిటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**: జిల్లా గౌరవ అధ్యక్షులు కమతం శంకర్, సహాధ్యక్షులు ఉమర్**

**ఆత్మకూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త :**



ఎపిటిఎఫ్ కొత్తపల్లి మండల నూతన కార్యవర్గాన్ని ఎపిటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు కమతం శంకర్, సహధ్యక్షులు ఉమర్‌ల అధ్యక్షతన గురువారం పట్టణం లోని ఎంపిపి ఊర్దు పాఠశాలలో ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి తులసీశ్వరరెడ్డి, పరిశీలకులుగా రాష్ట్ర కౌన్సిలర్ అబ్దుల్ వహీద్ వ్యవహించారు. కొత్తపల్లి మండల శాఖ గౌరవ అధ్యక్షులుగా ఎం.రామాంజనేయులు, అధ్యక్షులుగా ఆర్.వెంకటరమణ, ప్రధాన కార్యదర్శిగా పి.రవికుమార్, సహాధ్యక్షులుగా గురుస్వామి, ఉపాధ్యాక్షులుగా చిన్న కృష్ణయ్య, నాగేష్, వెంకటేశ్వర్లు గౌడ్, మౌనిక, దుర్గా కీర్తి, పుష్పావతమ్మ, అదనపు కార్యదర్శిగా రాజ్‌కుమార్, కార్యదర్శులుగా గణేష్ రెడ్డి, మహెబుబ్‌బాష, అర్షద్‌అలి, లక్ష్మిప్రసన్న, వెంకటలక్ష్మి, వెంకట జనార్దన్, జిల్లా కౌన్సిలరుగా తులసిశ్వరరెడ్డి, అజయ్‌కుమార్, విదుభూషన్, సురే ంద్ర సింగ్, కృష్ణమోహన్, రషీద్, పుల్లయ్య, మురళిమోహన్, వెంకటేశ్వర్లు, రాంప్రసాద్, వనం రమేష్, కృష్ణయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా కమతం శంకర్, ఉమర్, తులసీశ్వర్‌రెడ్డి, అబ్దుల్ వహీద్ మాట్లాడుతూ గత పిఆర్సీ గడువు ముగిసి రెండు సంవత్సరాలు అయినప్పటికి కూటమి ప్రభుత్వం నూతన పిఆర్సీ కమీషన్ నియమించకపోవడం బాధకరమని తక్షణమే నూతన పిఆర్‌సి కమీషన్ ఏర్పాటు చేసి 30శాతం మధ్యంతర భృతి చెల్లించాలని, ధీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలను తక్షణమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.

## ఉద్యోగ మేళాకు స్పందన..

**– 158 మంది ఉద్యోగ అర్హత సాధించారు**

**బనగానపల్లె, అక్టోబరు 23, ప్రభాతవార్తః**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గురువారం బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అవరణలో ఉద్యోగ మేళా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిగ్రీ కళాశాల ప్రిని ్సపాల్ ఎస్ లలిత, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి శ్రీకాంత్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్ మహ్మద్ గౌస్, పి ఉమామహేశ్వర్‌రెడ్డిలు పాల్గొని ఉద్యోగం కోసం వచ్చిన అభ్యర్థులకు సూచనలు చేశారు. ఈసందర ్బంగా కళాశాల ప్రిన్సిపాల్ లలిత మాట్లాడుతూ ఈ ఉద్యోగ మేళాలలో పది ప్రైవేట్ కంపెనీలు హాపీ మైన్స్ ఇండియా లిమిటెడ్, స్టాపింగ్ టైటాన్ ప్రైవేట్ లిమిటెడ్, విజన్ ఇండియా, టాటా ఎలక్ట్రానిక్ ప్రైవేట్ లిమిటెడ్, ఎటోరో ల్యాబ్స్, ఎస్‌బిఐ లైఫ్, యంగ్ ఇండియా, పుస్కల అగ్రోటెక్ లిమిటెడ్, డైకిన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మరియు జిఆర్ ఇన్స్టాకేమ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. ఉద్యోగ మేళాలో 348 మంది అభ్యర్థులు హాజరుకాగ వారిలో 158 మంది ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగ అర్హత సాధించినట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి శ్రీకాంత్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ లలిత తెలిపారు. ఏపీ డిఎస్ఎస్ మరియు సిడాప్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిత్యన్నదాన వితరణ పథకంనకు దాతలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబరు 23, ప్రభాతవార్త :**



శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్యర్యంలో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన వితరణ పథకంనకు హైదరాబాద్ వాస్తవ్యులు సోమదత్త వర్మ కుటుంబ సభ్యులు రూ.1,01,116/–ల విరాళమును,అదే విధంగా మదనపల్లి వాస్తవ్యులు ధనుంజయ కుటుంబ సభ్యులు, రూ.1,00,011/–లను విరాళంగా పర్యవేక్షకులు కె.అయ్యన్నకు అందజేసారు.దాతలు విరాళంను విడివిడిగా అందజేసారు. దాతలకు దేవస్థానం తరుపున తగు రశీదు,ప్రసాదాలు,శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు.

## 50 కుటుంబాలు సిపిఐ పార్టీలో చేరిక

**కోడుమూరు,అక్టోబర్ 23, ప్రభాతవార్త ః**



కోడుమూరు సిపిఐ పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. గురువారం జిల్లా సిపిఐ కార్యదర్శి గిడ్డయ్య సమక్షంలో 50 కుటుంబాలను ఎర్ర కుండువాలను కప్పుకున్నారు. పట్టణ సిపిఐ కార్యదర్శి శేషుకుమార్ ఆధ్వర్యంలో భారీ చేరికలు జరిగాయి. ముందుగా వారంతా స్థానిక శ్రీరాముల దేవాలయం దగ్గర నుంచి సిపిఐ పార్టీ కార్యా లయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీల్లో సిపిఐ పార్టీ వర్ధిల్లాలి అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేసుకుంటూ బాణ సంచాలు పేలుస్తూ సంబరాలు చేసుకున్నారు. అనంతరం సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ కార్యదర్శి గిడ్డయ్య పార్టీలో చేరిన వారికి ఎర్ర కండువాలను కప్పి స్వాగతించారు. సిపిఐ కార్యదర్శి గిడ్డయ్య మాట్లాడుతూ నిరంతరం ప్రజా పోరాటాలతో జన హృదయాలల్లో నిల్చిన పార్టీకి నేడు జనాదరణ లభించడం శుభసూచికమన్నారు. రాబోయే రోజుల్లో కోడుమూరు సిపిఐ పార్టీ మరింత బలోపేతం కాబోతుందని ధీమావ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై పోరాటం సాగించేందుకు ప్రజల ముంగిటకు వచ్చే వారిందరికీ తమ పార్టీ ప్రత్యేకంగా ఆహ్వానిస్తోం దన్నారు. సిపిఐ పార్టీలో చేరిన వారిలో గోవిందు, రామాంజినేయులు, ఎల్లప్ప, మధు, మల్లయ్య, కిశోర్, ఈశ్వరయ్య ఆచారిలత పాటు 50 మంది ఉన్నారు. సిపిఐ నాయకులు బి.రాజు, శేషుకుమార్, చేనేత కార్మిక సంఘం నాయకులు మాధవస్వామి, జీపు రాముడు, శ్రీరాములగౌడ్, రంగస్వామి, నారాజు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచండి

**మంత్రాలయం, అక్టోబరు 23, ప్రభాతవార్త ;**



ఈ ఏడాది జరిగే పబ్లిక్ పరీక్షల్లో మోడల్ సూకల్‌లో చదువుతున్న విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని అసిస్టెంట్ అకాడమిక్ మానిటరింగ్ అధికారి సలీంబాషా, జీసీడీఓ మేరి స్నేహలతలు అన్నారు. గురువారం మండలం లోని రచ్చుమర్రి గ్రామంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వం పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది సమయ పాలనను గమనించారు. తరగతి గదులు, విద్యార్థుల అభ్యాసనం పరిశీలన చేశారు. ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎంసెట్, జేఈఈ, ఎన్ఈఈటీ, ఎన్ఎంఎస్ఎస్ తరగతుల నిర్వహణపై ఆరా తీశారు. కావునా ఉపాధ్యాయులు అలసత్వం వహించకుండా విద్యార్థులకు పాఠాలు బోధించాలని కోరారు. ప్రిన్సిపాల్ అశోక్‌నాయక్ పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో ఉంటే ఇలాగే ఉండాలి సినిమా షూటింగ్

**వెల్దుర్తి, అక్టోబర్ 23, ప్రభాతవార్త :**



కర్నూలు జిల్లా మండల కేంద్రమైన వెల్దురి ్తి పట్టణంలోని గౌరీ థియేటర్,హైవే పరిసర ప్రాంతాల్లో ఉంటే ఇలాగే ఉండాలి చివరి షెడ్యూల్ షూటింగ్ గురువారం శరవేగంగా నిర్వహించినట్లు ఆ సినిమా డైరెక్టర్ రోబోట్ సుధాకర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఇటీవలె ఈనెల19న డోన్ పట్టణంలోని మధు ఫంక్షన్ హాల్‌లో జబర్దస్త్ నటులు అప్పారావు,గడ్డం నవీన్,తదితర నటులతో కలిసి డైరెక్టర్ రోబోట్ సుధాకర్ ఈ చిత్ర పోస్టర్‌ను విడుదల చేశామన్నారు.ఈ సందర్భంగా సినిమా డైరెక్ట ర్ ఆర్.సుధాకర్ మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబంలో పుట్టి సినిమా మీద మక్కువతో సినిమా ఇండస్ట్రీ ్కి వెళ్లి ఇబ్బందులు పడి ఆ సమస్యను కామిడి రూపంలో తెరకెక్కించడం ఈ సినిమా కథ అన్నారు.ఈ సినిమాలో ప్రధాన పాత్రలు జబర్దస్త్ నుండి అప్పారావు,గడ్డం నవీన్,షేకింగ్ శేషు,రని ్నంగ్ రాజా,మ్యాడ్ సినిమాలో లడ్డు తల్లిగా నటించిన సునీత మనోహర్ నటిస్తున్నారన్నారు.ఈ సినిమా మొత్తం కామెడి పరంగా ప్రేక్షకుల ముందు రానున్నదన్నారు.ఇందుకు సంబంధించి వెల్ద్రుర్తి గౌరీ థియేటర్‌లో సినిమాను సినీనటులు చూడడం,హైవేలో కొన్ని సన్నివేశాలు చిత్రీకరిస్తున్నామన్నారు.రెండు రోజుల పాటు ఈ షూటింగ్ ఉంటుందన్నారు. ఈ సినిమాకు తదితర పాత్రలు శివ,రావణ్,జగదీష్,సేజల్ నటిస్తున్నారన్నారు. పాటలు పూర్ణచారి,విజయ్‌కుమార్, మాధవస్వామి,కోరియోగ్రఫి ఓన్నూర్ మాస్టర్,కో–డైరెక్ట ర్ ఆర య, కెమెరా జెబిఎన్ రాజుకుమార్, మోహన్‌జోష్, ఆర్ట్ డిపార్ట మెంట్–ప్రొడ్యూసర్, పోస్ట ప్రొడక్షన్–ఆర్ఎస్ టీం, అసిస్టెంట్ డైరెక్టర్ హరిక్రిష్ణ, డైలాగ్స్ దివాన్‌వలి, కథ–స్క్రీన్‌ప్లే–డైరెక్ట ర్ రోబోట్ సుధాకర్.యన్ ఉన్నారన్నారు.

## తుంగభద్ర బోర్డు ఎస్ఈని కలిసిన రైతుసంఘం నాయకులు

**హొళగుంద, అక్టోబరు 23, ప్రభాతవార్త;** రబీ పంటలకు తుంగభద్ర డ్యాం నుంచి ఆంధ్ర వాటాకు వచ్చే ఎల్ఎల్‌సీ కాలువకు సాగు, తాగునీరు ఇవ్వాలని రైతు సంఘం నాయకుడు తప్పేట రామిరెడ్డి గురువారం డిమాండ్ చేశారు. బళ్లారిలోని టీబీపీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం వద్ద రైతులతో కలిసి మాట్లాడారు. ఇప్పటికే కురిసిన అధిక వర్షాలకు ఖరీఫ్ పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రబీ పంటకు తుంగభద్ర బోర్డు అధికారులు ఆంధ్ర వాటాకు ఇవ్వాల్సిన నీరు ఇవ్వకపోతే రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. అనంతరం తుంగభద్ర బోర్డు ఎస్ఈ నారాయణ నాయక్ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లగా, నవంబర్ 7వ తేదీ తుంగభద్ర బోర్డు అధికారుల సమావేశంలో రబీ పంటలకు ఆంధ్రకు సాగు, తాగునీరు అందించే విషయంపై బోర్డు ఉన్నతాధికారులతో చర్చలు జరిపి ఓ నిర్ణయం తీసుకోబోతున్నట్లు తెలిపారు. అనంతరం ఎస్ఈకి ఓ వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక రైతు సంఘం నాయకులు శరణగౌడ, ఆంధ్ర రైతులు రమేష్‌రెడ్డి, కురువ కాళికాప్రసాద్, క్రిష్ణయ్య, మిక్కిలినేని మహేష్, కాకి సీతయ్య, కాకి పక్కిరప్ప, దిడ్డి వెంకటేష్, ఎర్రిస్వామి, రైతులు పాల్గొన్నారు.

# బాలికలు బాగా చదువుకొని.. ఉన్నత స్థాయికి ఎదగాలి..!

– జెడ్పీటిసి పుల్యాల దివ్య : ఆర్థికంగా ఎదిగినాక బాలికలు వివాహం చేసుకోవాలి – ఎంపిడిఓ సుమిత్రమ్మ



**పగిద్యాల, అక్టోబరు 23, ప్రభాతవార్త :** బాలికలు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలనీ జెడ్పీటిసి పుల్యాల దివ్య అన్నారు. స్థానిక జెడ్పీపాఠశాలలో అంతర్జాతీయ బాలికా దదినోత్సవం గురువారం ఐసిడిఎస్ సూపర్ వైజర్లు శేషమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమమం లో జెడ్పీటిసి మాట్లాడుతూ బాలికలు బాగా చదువుకోవాలనీ సెల్ ఫోన్లకు దూరంగా వుండాలనీ చదువుకు తప్పా మరొక ధ్యాసా వుండకూడదనీ ఉన్నతస్థాయికి చేరుకుని ఇతరులపై ఆధారపడకుండా తమ కాళ్ళమీద నిలబడాకే వివాహం చేసుకోవాలన్నారు. ఎంపిడిఓ సుమిత్రమ్మ మాట్లాడుతూ విజ్ఞానం పెంపొందించుకోవాలనీ, ముఖ్యంగా సాంకేతిక విద్యను అభ్యసిస్తే మంచి అవకాశాలు రావడంతో ఆర్థికంగా ఎదిగే అవకాశాలున్నాయన్నారు. నంద్యాల పిఓ దరగయ్య మాట్లాడుతూ సమాజంలో బాలికలపై అగాయిత్యాలు, అత్యాచారాలను అరికట్టేందుకు ఫోక్సో చట్టం రావడం జరిగిందనీ, పాల్పడివారికి 30యేళ్లపైబడి జైలు శిక్షతప్పదన్నారు. లింగనిర్ధారణ చేస్తే వారిపై కేసులు నమోదు, ఆసుపత్రి సీజ్ తప్పదన్నారు. అబ్బాయికి 21 యేళ్లు, అమ్మాయికి 18యేళ్ల నిండాకే వివాహం చేసుకోని పక్షంలో చట్టం ప్రకారంశిక్షార్హులవుతారన్నారు. బాలికల హక్కులను దర్గయ్య వివరించారు. ఎంఈఓ పి.సుభాన్ మాట్లాడుతూ తల్లిదండ్రులు అమ్మాయి, అబ్బాయిని సమానంగా పెంచకుండా అమ్మాయిని ప్రభుత్వస్కూల్లో అబ్బాయిని ప్రైవేట్ స్కూల్లో చదివిస్తున్నారనీ, సమాజంలో ఇంకా అసమానతలు కొనసాగుతున్నాయన్నారు. సమాజంలో గౌరవం లభించాలంటే బాగా చదువుకొని ఆర్థికంగా ఎదిగి తలెత్తుకుని తిరగాలనీ, చదువుకు మించిన ఆస్తిలేదన్నారు. టీచర్‌పోస్టులలో 50శాతం మహిళా టీచర్లు ఇటీవల ఉద్యోగాలలో చేరారన్నారు డిప్యూటీ తహశీల్దార్ మురళీమోహన్ మాట్లాడుతూ బాలికలు చదువుకుంటే మానసిక వికాసంతోపాటు ఎదుగుదల వుంటుందనీ అన్యూన్యతకు లోనుకాకుండా ఆత్మధైరం పెంపొందించుకోవాలన్నారు. విద్యముఖ్యమని 18యేళ్ల నిండాక తమ కాళ్ళపై నిలబడాకే వివాహం చేసుకోవాలన్నారు. ఎఎస్ఐ శేషయ్య మాట్లాడుతూ బాలికలను లైగికవేధిపులకు గురిచేసినా అత్యాచార యత్నానికి పాల్పడినా ఫోక్సోకింద కేసునమోదు చేయడం జరుగుతుందనీ, 30యేళ్ల శిక్షతప్పదన్నారు. హెచ్ఎం మధుసూధనరావు మాట్లాడుతూ క్రీస్తు పూర్వ మాతృస్వామ్యవ్యవస్థ కొనసాగేదనీ అయితే రానురాను పితృస్వామ్యవ్యవస్థరావడంతో సమాజంలో అసమానతలు నెలకొన్నాయన్నారు. మహిళ మానసికంగా బలవంతురాలనీ, పురుషుడు శారీరకంగా బలవంతుడన్నారు. కానీ రానురాను పురుషులతోపాటుమహిళలు అన్నిరంగాల్లో రాణిస్తున్నారనీ, దీనికి కారణం చదువుఒక్కటే అన్ని సమస్యల పరిష్కారానికి మూలమన్నారు. ఎపిఎం కళావతి బాలికలగురించి సవివరింగా వివరించారు. శ్రీశైలం నీటిముంపు నిరుద్యోగుల సంఘం జిల్లా మాజీ కార్యదర్శి గుంపుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంతర్జాతీయ బాలికా దినోత్సవం ఐక్యరాజ్యసమితి 2012 అక్టోబరు 11న అధికారపూర్వకంగా ప్రకటించింది, అమెరికా పౌరహక్కుల కార్యకర్త ఎలానార్ రూజ్‌వెల్ పుట్టిన రోజును గుర్తించి 192దేశాలమద్దతుతో బాలికా దినోత్సవం ప్రారంభమైందన్నారు. " ఓ మహిళా మేలుకో " చదినిన కవిత అందరినీ ఆకట్టుకుండి. కడుమూరు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వరలక్ష్మి బాలికల హక్కుల గురించి వివరించారు. పి.ముచ్చుమర్రి జెడ్పీపాఠశాల, ప్రాతకోట, పగిద్యాల, జెడ్పీపాఠశాల, ఏపి మోడల్‌స్కూల్, బిఆర్ అంబేద్కర్ బాలికల గురులకుల పాఠశాల, కస్తూర్బా పాఠశాలలో 8,9,10వతరగతి చదువుతున్న బాలికలకు వ్యాసరచనా పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీ, తృతీయస్థానాలు సాధించిన బాలికలకు జెడ్పీటిసి,ఎంఈఓ, డిప్యూటీ తహశీల్దార్, హెచ్ఎం చేతులమీదుగా బహుమతులను అందజేయించారు. మండలంలోని అంగ్వాడి టీచర్లు, ఆయాపాఠశాలల విద్యార్థినీలు పాల్గొన్నారు.

# మా పార్టీ నాయకులతో ఎవరితోనైనా కలుస్తా..!



**పెద్దకడబూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త :** తమ పార్టీ నాయకులతో ఎవరితోనైనా కలుస్తానని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి వచ్చిన ఇబ్బంది ఏమని నేను టిడిపి రాష్ట్ర తెలుగు అధికార ప్రతినిధి అని ఎమ్మెల్యే టిడిపిలోకి వచ్చినా ఆయనతో కూడా కలిసి పని చేస్తానని నకిలీ మద్యన్ని అరికట్టెందుకు రాష్ట్ర ప్రభుత్వము ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో సురక్ష అనే ప్రత్యేక యాప్ ను తీసుకురావడం జరిగిందని టిడిపి నేత నరవ రమాకాంత్ రెడ్డి అన్నారు గురువారము మండల కేంద్రమైన పెద్దకడవలలో లక్కీ వైన్ షాప్ దగ్గర నకిలీ మద్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు ప్రభుత్వం సరఫరా చేసే బాటిళ్లపై క్యూ ఆర్ కోడు తీసుకురావడం జరిగిందని ఎవరికైనా అనుమానం వస్తే క్యూ ఆర్ కోడ్ ను స్కానింగ్ చేస్తే మద్యానికి సంబంధించిన మొత్తం వివరాలు తెలుస్తాయన్నారు నకిలీ మద్యాన్ని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వము ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని ఎవరు కూడా నకిలీ మద్యం జోలికి వెళ్లొద్దని కోరారు నాణ్యమైన మద్యాన్ని అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందన్నారు అనవసరంగా వైసీపీ నాయకులు మద్యంపై విమర్శలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు నకిలీ మద్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు ఇటీవల ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి తనపై అసత్య ఆరోపణలు చేయడం బాధాకరమని తాను పార్టీ కార్యక్రమంలో ఉదయము రాఘవేంద్ర రెడ్డితో సాయంత్రం తిక్కరెడ్డితో కలిసి పనిచేస్తాడని ఎమ్మెల్యే విమర్శించడాన్నిఆయన ఖండించారు నియోజకవర్గ ఇన్చార్జి, పార్టీ జిల్లా అధ్యక్షులతో తాను కలిస్తే తప్పు ఎలా అవుతుందని వారితో కలవకుండా వైసిపి నాయకులతో కలవాలా అని ప్రశ్నించారు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి వాస్తవాలు తెలుసుకొని విమర్శలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మీసేవ ఆంజినేయులు నౌలేకల్ వైసీపీ నాయకులు డీలర్ నరసింహులు మానప్ప లక్ష్మన్న అయ్యప్ప పాల్గొన్నారు.

# మా గ్రామానికి పంచాయతీ ఇవ్వండి..



**నందవరం, అక్టోబర్ 23, ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాయచోటి గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఇవ్వాలని గురువారం మండల పరిషత్ అధికారి పి పుల్లయ్య గ్రామ ప్రజలు వినతి పత్రం అందజేశారు.. వారు మాట్లాడుతూ మా గ్రామం ప్రత్యేక పంచాయతీ లేనందున పంచాయతీకి వచ్చిన నిధులను గురజాల గ్రామంలోనే అభివృద్ధి చేస్తున్నారని మా గ్రామాన్ని గాలికి వదిలేసారు అన్నారు. కనీసం పంచాయతీ నిధులతో గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీలు త్రాగునీటి కుళాయిలకు కూడా అభివృద్ధికి నోచుకోని పరిస్థితి అన్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు మా గ్రామం పై దయవుంచి మా గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు అధికారికి విన్నవించుకున్నారు. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ మృతి



**చిప్పగిరి, అక్టోబర్ 23, ప్రభాతవార్త :** మండల పరిధిలోని నగరడోన గ్రామానికి చెందిన ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ అంపయ్య 42 సం,, అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఉపాధి హామీ పథకంలో టెక్నికల్ అసిస్టెంట్ గా చిప్పగిరి, మరియు మద్దికేర ప్రస్తుతం ఆస్పరి లో విధులు నిర్వహించేవారు. అనారోగ్యంతో నిన్నటి రోజున కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉపాధి హామీ అధికారులందరూ, ఎమ్మార్పీఎస్ నాయకులు,తాలూకా అధ్యక్షుడు కత్తి రామాంజనేయులు, చాకిబండ సూరి, ఆలూరు చంద్ర,నగర డోన గ్రామానికి చేరుకొని మృతుడు అంపయ్యకు నివాళులర్పించి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన టెక్నికల్ అసిస్టెంట్ అంపయ్యకు భార్య, ఇద్దరు కూతుర్లు, ఇద్దరు కొడుకులు ఉన్నారు. గ్రామప్రజలందరూ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని ఆయన భార్యకు ఏదో ఒక చిన్న ఉద్యోగం అయిన ఇవ్వాలని నాయకులు, గ్రామస్తులు, బంధువులు, మండల ప్రజలు కోరుతున్నారు.టెక్నికల్ అసిస్టెంట్ కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం ఆదుకోవాలి చిప్పగిరి మండలంలోని నగర గ్రామ నివాసి ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ అంపయ్య కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఎమ్మార్పీఎస్ ఆలూరు తాలూకా అధ్యక్షులు కత్తి రామాంజనేయులు కోరారు. గురువారం విషయం తెలుసుకున్న వెంటనే హుటాహుటిన ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి నగర డోన గ్రామాన్ని చేరుకొని టెక్నికల్ అసిస్టెంట్ అంపయ్య కుటుంబ సభ్యులను ఓదార్చే భౌతిక గాయానికి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# స్థానిక సమస్యల సాధనకై ఉద్యమాన్ని ఉదృతం చేస్తాం

– జిల్లా సిపిఐ కార్యదర్శి గిడ్డయ్య



**కోడుమూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త :** నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల సాధనకై ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని జిల్లా సిపిఐ కార్యదర్శి గిడ్డయ్య స్పష్టం చేశారు. గురువారం ఆయన ఇక్కడ జరిగిన సిపిఐ పార్టీ కార్యక్రమంలో సమస్యలపై పోరుబాట సాగించాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ కేంద్రంలో ఉండాల్సిన వసతులు,సౌకర్యాలు లేక పోవడం సిగ్గుచేటన్నారు. ఇక్కడ ప్రధానంగా ఏళ్ల తరపడి నుంచి ప్రజలు ఇబ్బందులు పడుతున్న శాస్వత మంచి నీటి ఎద్దడిని పరిష్కరించలేని పరిస్థితులు ఏర్పడడం ఇక్కడి పాలకుల అసమర్థతతోనే సమస్యలు పరిష్కారం కాలేకపోతున్నాయన్నారు. అదే విధంగా కోడుమూరు మీదుగా కర్నూలుకు వెళ్లే ప్రధాన రహదారి ప్రాణాంతకంగా మారినా ఈ రహదారిపై పాలకులు పట్టించుకోవడం లేదని, దీంతో ఈ రహదారి మార్గంలో ప్రయాణం చేసే వారి ప్రాణాలు హరించి పోతున్నా కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఇటీవల కర్నూలు జిల్లా పర్యటనకు వచ్చిన భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ వల్ల ఇక్కడ ఏమి ఒరగబెట్టారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల విస్తరణ జరుగుతున్నా కర్నూలు జిల్లాలో ఉన్న పాలకులకు కోడుమూరు నుంచి కర్నూలుకు వెళ్లే రహదారికి ఫోర్ లైన్ల రహదారికి అవసరమయ్యే నిధులను రాబట్టలేక పోయారన్నారు. అంతే గాక నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరు ఆర్టీసి డిపో,మున్సిఫ్ కోర్టు,ట్రెజరరీ కార్యాలయం,ప్రభుత్వ డిగ్రీ కళాశాల, టెక్నికల్ కోర్సులకు సంబంధించిన ఉన్నత విద్యావకాశాలు లేవన్నారు. ఈ సమస్యలపై తమ పార్టీ ఆధ్వర్యంలో దశల వారిగా పోరాటాలు సాగించేందుకు త్వరలో శ్రీకారం చుట్టుతామన్నారు. ఏళ్ల తరపడి నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల సాధనకై ఊరురా కదిలిరావాలని పిలుపునిచ్చారు. స్థానిక సిపిఐ నాయకులు రాజు,శేషుకుమార్,జీపు రాముడు పాల్గొన్నారు.

# కమిటీకి ఆదాయం ఫుల్.. సౌకర్యాలు నిల్..!



**ఆదోని, అక్టోబర్ 23, ప్రభాతవార్త :** ఆదోని వ్యవసాయ మార్కెట్ కమిటీకి రైతు వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా కోట్ల రూపాయలు ఆదాయం వస్తున్నా వ్యవసాయ ఉత్పత్తులను వర్షం నుండి కాపాడడానికి మాత్రం సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వము అధికార యంత్రాంగం విఫలమవుతుందని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే వెంకటేశులు విమర్శించారు. మార్కెట్ యార్డులో పత్తి నిలువచేసే ప్రాంతాల్లో పర్యటించారు. ఈరోజు మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి సరైన డ్రైనేజీ సిస్టం లేకపోవడంతో షెడ్డుల్లోకి నీళ్లు వచ్చి పత్తి చెక్కులు పూర్తిగా తడిచిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, నీళ్లు రాకుండా చూడడంలో సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం అధికారులు పూర్తిగా విఫలమయారని, కావున ప్రభుత్వం తక్షణమే సౌకర్యాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి మార్కెట్ యాడ్ కార్యాలయం వ్యవసాయ కార్యాలయాల ముందు ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు. పత్తి రైతులు పాల్గొన్నారు.

# సిద్ధాపురం రోడ్డుకు మరమ్మతులు చేయాలి

– సీపీఎం మండల కార్యదర్శికి క్రిష్ణమూర్తి వినతి





**హాలహర్వి, అక్టోబరు 23, ప్రభాతవార్త;** మండల పరిధిలోని గూళ్యం గ్రామం నుంచి సిద్ధాపురం గ్రామానికి వెళ్లే రోడ్డుకు మరమ్మతులు చేయాలని కోరుతూ సీపీఎం నాయకులు గురువారం పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శికి క్రిష్ణమూర్తి మాట్లాడుతూ సిద్ధాపురం రోడ్డు గుంతలు పడి అధ్వానంగా తయారయ్యిందని వాపోయారు. రోడ్డు శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సిద్ధాపురం రోడ్డు శిథిలావస్థకు చేరుకోవడంతో ఎలాంటి వాహనాలు గ్రామానికి వెళ్లడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సిద్ధాపురం రోడ్డుకు మరమ్మతులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వీరేష్, సిద్దప్ప, జడప్ప, లింగయ్య, లేపాక్షి పాల్గొన్నారు.

# బాలికలు అన్నిరంగాల్లో రాణించాలి



**పాములపాడు, అక్టోబరు 23, ప్రభాతవార్త:** బాలికలు అన్నిరంగాల్లో రాణించాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఆశీర్వాదమ్మ, లలిత ప్రభావతిలు అన్నారు. గురువారం పాములపాడు జడ్పీహెచ్ హైస్కూల్ నందు అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్బంగా కిశోర బాలికలకు చట్టాలపై, వ్యక్తిగత శుభ్రతపై వివిధ అంశాలపై సూచనలు చేశారు. ప్రతిబాలిక తప్పనిసరిగా చదువుకోవాలని అన్నిరంగాల్లో రాణించాలన్నారు. బాలికలు తెలియని వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. బాలికలకు ప్రత్యేకంగా చట్టాలున్నాయని చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఫోక్సో చట్టం అవగాహన కలిగి ఉండాలన్నారు. బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని తప్పనిసరిగా 18 సంవత్సరాలు దాటిన తరువాతనే పెళ్లిల్లు చేసుకోవాలన్నారు. చిన్నవయసులో పెండ్లి చేసుకుంటే కలిగే నష్టాలు వివరించారు. వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచనలు చేశారు. అనంతరం బాలికలకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి మొదటి, రెండవ బహుమతులను అందజేశారు. పాఠశాల హెచ్ఎం శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యాయులు సోమశేఖర్, అంగన్‌వాడీ టీచర్లు శివలక్ష్మి, శ్రీలత, మండలంలోని వివిధ గ్రామాల టీచర్లు పాల్గొన్నారు.

# క్రీడలలో ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ





**ఎమ్మిగనూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు మండల పరిదిలోని తిమ్మాపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు క్రిడలో బుధవారం రానిచ్చారు. వివరాలోకి వెళితే కర్నూల్ అవుట్ డోర్ స్టేడియంలో జరిగిన స్కూల్ గేమ్స్ జిల్లా హాకీ సెలెక్షన్స్ లో అండర్ 17విభాగంలో ని. వెంకటేష్, రూప అండర్ 14విభాగంలో లీ. కవిత, లీ.రామలక్ష్మి, రీ.వీరేంద్ర రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఏంపిక అయ్యారు. ఈ సందర్భంగా క్రిడలో ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రధాన ఉపాధ్యాలు శ్మీ. రఫీక్ మాట్లాడుతూ గ్రామాస్థాయిలో ఉంటూ జిల్లా స్థాయిలో స్థానం సంపాదిచడం ఎంతో గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయమా ఉపాధ్యాయలు ఈరన్న గౌడ్, ఉపాధ్యాయులు భాగ్యరాజు, నరసింహులు, శంకరరెడ్డి మల్లికూర్జున మంజుల, శ్యామల. అభినందనలు తెలిపారు

# రోడ్లపైనే వాహనాలు.. భయంతో ప్రయాణాలు..!



**మహానంది, అక్టోబరు 23, ప్రభాతవార్త:** నిత్యం రద్దీగా ఉండే రహదారిపై విచ్చలవిడిగా భారీవాహనాలను నిలిపి ఉంచడంతో వాహనదారులు భయం భయంతో ప్రయాణం చేయాల్సి వస్తొంది. అత్యంత మహిమాన్విత పుణ్యక్షేత్రం అయినటువంటి మహానందికి అధిక సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ఎక్కువగా కర్నాటక, మహారాష్ట్రల నుండి తమ తమ వాహనాల్లో స్వామివారి దర్శనార్థం వస్తుంటారు. ప్రస్తుతం కార్తీకమాసం ప్రారంభం కావడంతో స్థానికులు కుటుంబ సమేతంగా పుణ్యక్షేత్రానికి వెళ్లడం జరుగుతుంది. అయితే అరటి గెలలు ఇతర ప్రాంతాలకు తరలించేందుకు వ్యాపారస్థులు తీసుకువచ్చే భారీ లారీలు బుక్కాపురం నుండి అయ్యన్న అరుగు వరకు రోడ్డుపైనే నిలిపివుంచడం జరుగుతుంది. ట్రాక్టర్‌ల ద్వారా గెలలు తీసుకువచ్చి చీకటి పడినతరువాత కూడ రోడ్లపై నిలిచిన లారీ పక్కన ట్రాక్టర్ నిలబెట్టి అరటి గెలలను లోడ్ చేస్తుండడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉన్నా పోలీస్ అధికారులు నియంత్రించే పరిస్థితిలో లేరా అని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. నిత్యం ఇలానే ఉన్నా చూసి చూడనట్ల వ్యవహారించడం ఏమిటోనని వాహనదారులు పలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. గుర్రాలు, గాడిదలు, రోడ్లపై సంచరించకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# కార్తీకదీపం పూజా సామాగ్రి పంపిణి



**ఆళ్లగడ్డ/శిరివెళ్ల, అక్టోబరు 23, ప్రభాతవార్త:** సిరివెళ్ల మండలంలోని పలు గ్రామాల్లో ఆదరణకు నోచుకొని ఆలయాలను గుర్తించి ఆదరించడమే లక్ష్యమని దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగమల్లేశ్వర్‌రెడ్డి తెలిపారు. గురువారం పలు గ్రామాల్లోని దేవాలయాలకు కార్తీక దీపం పూజా సామాగ్రిని దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పంపిణి చేశారు. ఆయన మాట్లాడుతూ భక్తిని పెంపొందించేందుకు మారుమూల గ్రామాల్లో దూప దీప నైవేద్యాలకు నోచుకొని దేవాలయాలకు కార్తీకమాసం సందర్బంగా పూజా సామా గ్రిని అందించి కార్తీక మాసంలో ప్రతిరోజు నిత్యం పూజ జరగాలనే ఉద్దేశంతో దేవాలయాలకు పూజా సామాగ్రిని పంపిణి చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది నంద్యాల జిల్లాలోని వంద దేవాలయాలను గుర్తించి పూజా సామాగ్రిని అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ మండల కమిటీ సభ్యులు సుబ్బరాయుడు స్వామి, నరసింహ, గోవిందుస్వామి, ఓబులేసు, సుబ్బారావు పాల్గొన్నారు.

# చైతన్య పాఠశాలలో విద్యార్థులకు ఆధార్ నమోదు



**రుద్రవరం, అక్టోబరు 23, ప్రభాతవార్త:** మండల కేంద్రం రుద్రవరంలోని చైతన్య ఇంగ్లీషు మీడియం పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఆధార్ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బావికాడి జబ్బార్, ప్రధానోపాధ్యాయులు మేడా ప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 23, 24, 25 తేదిల్లో చైతన్య ఇంగ్లీషు మీడియం పాఠశాలలో విద్యార్థుల ఆధార్ ఎంపీయు ఆధార్ అప్‌డేషన్ కొరకు కలెక్టర్ అదేశాల మేరకు ఎంపీడివో భాగ్యలక్ష్మి, ఎంఈవో-2 లక్ష్మి ఆధ్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహించామన్నారు. ఐదు సంవత్సరాలు పూర్తిచేసుకొని ఆధార్ అప్‌డేట్ చేసుకోని విద్యార్థుల కొరకు ఈక్యాంపు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీడివో, ఎంఈవో-2లు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థి ఆధార్ అప్‌డేట్ చేసుకోవడం తప్పనిసరి అని ప్రభుత్వ అదేశాల మేరకు ఈ ఆధార్‌క్యాంపును చైతన్య పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి ఆధార్ అప్‌డేట్‌చేసుకోవాలని విద్యార్థి తల్లిదండ్రులకు తెలిపారు. అనంతరం పాఠశాల పరిసరాలను చదువు పట్ల విద్యార్థుల యొక్క ప్రగతిని పరిశీలించి విద్యార్థిని విద్యార్థులందరు అర్థవంతంగా ఉపాధ్యాయులు చెప్పె విషయాలను అర్థం చేసుకొని బాగచదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ శ్రీకాంత్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఆధార్ శిబిరాలు



**కొత్తపల్లె, అక్టోబరు 23, ప్రభాతవార్త:** ఆధార్‌కార్డుల్లో తప్పుల సవరణలకు ప్రభుత్వం గ్రామాల్లో ఆధార్ శిబిరాలను ఏర్పాటు చేసోందని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడిఓ మేరి సూచించారు. ఆమె గురువారం మండల పరిధిలోని దుద్యాల గ్రామంలో నిర్వహించిన ఆధార్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఆధార్‌కార్డు సమస్యలున్న ప్రతిఒక్కరు గ్రామస్థాయిలోనే పరిష్కరించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసిందన్నారు. ఆధార్‌చేయించి పది సంవత్సరాలు దాటిన వారు అప్‌డేట్‌చేయించుకోవాలని ఏదైనా పేర్లు, ఇంటి పేరు, అడ్రస్ తదితర మార్పు, చిన్నపిల్లలకు ఆధార్‌చేయించుకోవాలన్నారు. ఈనెల 23 నుంచి 30వ తేది వరకు అవకాశం ఉందన్నారు. 24న దుద్యాల, 25, 26వ తేదిల్లో కొత్తపల్లి, 27న శివపురం, 28న ముసలిమడుగు, 29, 30 గువ్వలకుంట్ల గ్రామాల్లో ఆధార్ శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యక్తి ఆత్మహత్య

**మహానంది, అక్టోబరు 23, ప్రభాతవార్త:** మహానంది మండలం బొల్లవరం గ్రామానికి చెందిన చెంచయ్య (49) అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ రాంమోహన్‌రెడ్డి గురువారం తెలిపారు. గత కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ రెండు రోజుల క్రితం ఇంటివద్ద పురుగుల మందు తాగినట్లు కుటుంబ సభ్యులు తెలిపినట్లు తెలిపారు. చికిత్సనిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించగా కోలుకోలేక మృతిచెందినట్లు తెలిపారు. భార్య వెంకటలక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

# రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు గూడూరు విద్యార్థి ఎంపిక



**గూడూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త :** రాష్ట్ర స్థాయిలో జరిగే హాకీ పోటీలకు గూడూరు జిల్లా పరిషత్ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విల్సన్ సంపత్ కుమార్ ఎంపికయ్యారు. ఈ నెల 22న కర్నూలులో డిఎస్ఎ స్టేడియంలో జరిగిన అండర్ 17 బాలుర జిల్లా స్థాయి హాకీ పోటీలు జరిగాయి. జిల్లా స్థాయి జట్టులో పాల్గొన్న గూడూరు విద్యార్థి పాల్గొని జట్టు విజయానికి దోహదపడ్డాడు. దీంతో త్వరలో కడప జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి హాకీ జట్టులో గూడూరు విద్యార్థి పాల్గొనడంతో పాఠశాల అద్యాపక బృందం అభినందించారు. రాష్ట్ర స్థాయిలో కూడా రాణించి జట్టును గెలిపించాలని వారంతా కోరారు. రాష్ట్ర స్థాయిలో గూడూరుకు చెందిన విద్యార్థి పాల్గొనడంతో పాఠశాల అద్యాపక బృందం భాస్కర్,రమేష్,రవికుమార్,బాయ్స్ వసతి గృహం అధికారి పి.వలిలు హర్షించారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినీలు



**మంత్రాలయం, అక్టోబరు 23, ప్రభాతవార్త;** మండల పరిధిలోని పరమాన్‌దొడ్డి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థినీలు క్రీడాపోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం రామాంజినేయులు గురువారం విలేకరులకు తెలిపారు. బుధవారం కర్నూలులో జరిగిన అండర్-17 బాస్కెట్ బాల్‌లో శ్రీవాణిభాయి, అండర్-14లో జానకి, అండర్-17లో హాకీలో వాసంతి అనే విద్యార్థినీలు క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈ విద్యార్థినీలను పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. పీడీ కవిరాజు, లక్ష్మీకాంత్, జగదీష్, వీరేష్, రాజశేఖర్ పాల్గొన్నారు.

# ఉరుసు ఉత్సవాల పోస్టర్లు విడుదల



**గూడూరు,అక్టోబర్ 23, ప్రభాతవార్త :** గూడూరు పట్టణంలో జరిగే జిందా షాహ మదార్ ఉర్సూ ఉత్సవాల పోస్టర్లను గురువారం విడుదల చేశారు. ఉరుసు ఉత్సవాల వంశీకులు ప్రతి ఏటా జరిగే ఉత్సవాలను ఈ ఏడాది కూడా ఘనంగా జరిగేందుకు సర్వం సిద్ధం చేస్తున్నారు. ఉరుసు మదారియా ఇంటి వంశీకులు మాట్లాడుతూ వచ్చే నెల 7వ తేదిన గంధం,8వ తేదిన ఉరసు,9న కిస్తీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎంతో కాలం నుంచి కలమతాలకు అతీతంగా జరిగే ఈ ఉత్సవాలను ఏడాది కూడా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉత్సవాల సందర్భంగా దర్గాను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అంతే గాక దర్గాను అందమైన కలర్స్ కల్గిన విద్యుత్ ద్వీపాలలో ఎంతో అలంకరించారు. వారం రోజుల పాటు సాగే ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాలకు ప్రజలు భారీగా తరలొచ్చి స్వాములను దర్శించుకొని తరించాలని కోరారు. మదారియా ఇంటి వంశీయులు సయ్యద్ మహబుబ్,మదారి సయ్యద్ మోహబూబ్, సయ్యద్ బందె నవాజ్,పర్టిలైజర్ సుబాన్,సయ్యద్ అన్వర్ భాష,డాక్టర్ రహంతుల్లా, చాంద్ భాషా,షాక్సా వలి,ఉమర్ భాష,బ్రిలియంట్ స్కూల్ కరస్పాండెంట్ షాషావలి పాల్గొన్నారు.

# సీఐటీయూ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

– సీఐటీయూ అధ్యక్ష కార్యదర్శులు పాండురంగడు, ముక్కెళ్ల అశోక్



**దేవనకొండ, అక్టోబరు 23, ప్రభాతవార్త;** ఈనెల 25, 26వ తేదీల్లో కర్నూలులో జరిగే సీఐటీయూ 13వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం మంల అధ్యక్ష కార్యదర్శులు పాండురంగడు, ముక్కెళ్ల అశోక్‌లు కోరారు. గురువారం వారు స్థానిక హమాలీ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈ మహాసభలకు కర్నూలు మాజీ ఎమ్మెల్యే, సీఐటీయూ నాయకులు ఎం.ఎ.గఫూర్, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి.నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదరి శ్రీఅజయ్‌కుమార్ పాల్గొంటారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంక్షేమాన్ని విస్మరించి పెట్టుబడుదారుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడితో రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పని విధానాన్ని తీసుకొస్తుందన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమించాలన్నారు. మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.

# రోడ్డు ప్రమాదంలో యువకునికి గాయాలు



**కొలిమిగుండ్ల, అక్టోబరు 23, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని నాయినిపల్లి రోడ్డులో ఒకరికి గాయాలు అయ్యాయి. వివరాల్లోకి వెళ్లితే గురువారం కొలిమిగుండ్ల నుండి పెట్నికోట వైపు వెళ్తున్న లారీ డ్రైవర్ రాంమోహన్‌రావు అతివేగంగా, అజాగ్రత్తగా లారీ నడుపుతూ నాయినపల్లి రోడ్డులో ఉన్న అక్కదేవతల గుడివద్ద ఎదురుగా వస్తున్న మోటార్ సైకిల్‌ను ఢీకొట్టారు. మోటార్‌పై వస్తున్న అవుకు మండలం జునుంతల గ్రామానికి చెందిన వడ్డె అనిల్‌కుమార్ అను వ్యక్తికి తోడవద్ద మరియు కుడికాలు వద్దపెద్దగాయాలు అయ్యాయి. గాయపడిన వ్యక్తిని అవుకు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గాయపడిన అనిల్‌కుమార్ అన్న వడ్డె రాజశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు కొలిమిగుండ్ల సిఐ రమేష్‌బాబు తెలిపారు.

# గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవాలి

– వైఎస్సార్సీపీ నాయకులు గోపిస్వామి



**మంత్రాలయం, అక్టోబరు23, ప్రభాతవార్త;** క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవాలని వైఎస్సార్సీపీ నాయకులు గోపిస్వామి అన్నారు. మంత్రాలయం మండల పరిధిలోని ఎం.తాండా గ్రామంలో దీపావళిని పురస్కరించుని క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఫైనల్‌లో గెలుపొందిన ఎస్సీబీ టీంకు రూ.15 వేలు నగదును అందించారు. అలాగే రన్నర్‌గా నిలిచిన జట్టుకు రూ.10 వేలు నగదును అందించారు. ఆయన మాట్లాడుతూ క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. నారాయణనాయక్, వీరేష్‌నాయక్, నాగేష్ నాయక్ పాల్గొన్నారు.

# జాతీయస్థాయి అథ్లెటిక్ పోటీలకు పెద్దకడబూరు విద్యార్థులు ..!

: హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు



**పెద్దకడబూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త :** జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామానికి చెందిన నల్ల మల్ల అంబేద్కర్ చిన్నకడబూరు గ్రామానికి చెందిన బంగి హర్షవర్ధన్ అనే విద్యార్థులు ఎంపికయ్యారు దీంతో విద్యార్థుల ప్రతిభ పై గ్రామస్తులు గురువారం హర్షం వ్యక్తం చేశారు మండలానికి చెందిన విద్యార్థులు సత్యసాయి జిల్లా ఏపీఆర్జేసీలో ఇంటర్ సెకండియర్ చదువుతున్నారు. ఈ విద్యార్థులు పశ్చిమగోదావరి జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలో ఆరు కిలోమీటర్ల పరుగు పందెంలో పాల్గొని ప్రతిభ కనబరిచి మొదటి రెండవ స్థానంలో నిలిచారు విద్యార్థుల ప్రతిభను విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు అభినందనలు తెలుపుతూ భవిష్యత్తులో క్రీడల్లో మరింత ప్రతిభ కనబరిచి సొంత గ్రామాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

# తాగునీటి సమస్య.. రాకుండా చూడాలి



: సుంకేసుల డ్యాం పరిశీలించిన జిల్లా కలెక్టర్

**కర్నూలు, అక్టోబర్ 23, ప్రభాతవార్త :**
కర్నూలు నగరానికి తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సుంకేసుల డ్యాం ను కలెక్టర్ స్వయంగా పరిశీలిం చారు. ఈ సందర్భంగా డ్యాం నీటి నిల్వ సామర్థ్యం, గేట్ల నిర్వహణ, ఇన్ఫ్లోఅవుట్‌ఫ్లో వివరాలను ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వేసవికాలంలో త్రాగునీటి కొరత రాకుండా ఇప్పటి నుంచే తగిన ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. డ్యాం కు ఏవైనా మరమ్మతులు అవసరమైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, ప్రభుత్వానికి నివేదిక పంపి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. భారీ వర్షాల కారణంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. మునగాలపాడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పరిశీల నతదుపరి జిల్లా కలెక్టర్ మునగాలపాడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను కూడా సందర్శించారు. అక్కడ నిల్వ సామర్థ్యం, నిర్మాణ వివరాలు, ప్రస్తుత పరిస్థితిని అధికారులు వివరించారు. ఈ ట్యాంక్ సామర్థ్యం 0.15 టీఎంసీగా ఉండి, 1998లో నిర్మించబడిందని చెప్పారు. గతంలో ఈ ట్యాంక్ ద్వారా నగరానికి నాలుగు నెలలపాటు త్రాగునీరు సరఫరా చేసేవారని, ప్రస్తుతం జనాభా 6.18 లక్షలకు పెరగడంతో ఒక నెలపాటు మాత్రమే సరఫరా చేయగలమని వివరించారు. సుంకేసుల, గాజులదిన్నె డ్యాం ల నుండి నీటిని నిల్వ చేసుకునే అవకాశం



ఉందని అధికారులు తెలిపారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా కొనసాగేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఇరిగేషన్ ఎస్ఈ బాలచంద్రారెడ్డి, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ పాండు రంగయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మనోహర్, తహశీల్దార్ (అర్బన్) రమేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# హంద్రీకి.. జీడీపీ నీటి విడుదల

**గోనెగండ్ల, అక్టోబరు, 23, ప్రభాతవార్త**
గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి బుధవారం రాత్రి నుంచి జీడీపీ ఇరిగేషన్ అధికారులు హంద్రీనదికి జీడీపీ 4వ గేట్టు ద్వార నీటి విడుదల చేశారు. ప్రాజెక్టు 4వ గేటు ఎత్తి 335క్యూసెక్కుల నీటిని హంద్రీనదికి విడుదల చేసినట్లు ఏఈ మహమ్మద్ ఆలీ తెలిపారు. గత రెండు రోజులుగా అడపదడప కురుస్తున్న వర్షాల కారణంగా జీడీపీ కి హంద్రీ నుంచి 80 క్యూసెక్కుల నీరు చేరుతుంది. అలాగే బుధవారం సాయంత్రం నుంచి ప్రాజెక్టు ఎగువ ప్రాంతాలలైన మద్దికెర, తుగ్గలి, పత్తికొండ, ఆస్పరి, దేవనకొండ తదితర ప్రాంతాలలో ఒక మోస్తారు వర్షం కురియడంతో గురువారం మధ్యహ్నంకు వరద నీరు వచ్చి చేరుతుంది. అలాగే గోనెగండ్ల తుంగభ ద్ర దిగువ కాలువ ఎస్కేప్ చానల్ దా ్వర గాజులదిన్నె ప్రాజెక్టు లోకి 190 క్యూసెక్కుల నీటిని ఎల్లెల్సీ ఇరిగేషన్ అధికారుల విడుదల చేస్తున్నారు .ప్రస్తుతం గాజులదిన్నె ప్రాజెక్టులో నీటి మట్టం పూర్తి స్థాయిలో ఉన్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. మంగళవారం సాయంత్రకు నీటి మట్టం (4టీఎంసీ) 376.70 మీటర్లు ఉంది.



# శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న ప్రముఖులు



**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబరు23, ప్రభాతవార్త :**
శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను గురువారం నాడు రాష్ట్ర మహిళ, శిశు అబివృద్ధి మంత్రి సావిత్రి ఠాకుర్ మల్లన్న దర్శనార్థమై శ్రీశైలంకు చేరుకున్నారు. ఆలయ రాజగోపురం వద్ద ఈఓ ఎం. శ్రీనివాసరావు, అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు. అదే విధంగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి ఎ.వి. రెడ్డి లు చేరుకోన్నారు. తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండింతులు వేధాశీర్వచనములు వల్లించగా అర్చకస్వాములు తీర్థ ప్రసాదములు అందజేసారు. తదుపరి శ్రీస్వామివార్ల శేషవస్త్రములతో సత్కరించి లడ్డు ప్రసాదములు అందజేసారు.

# కర్నూలును స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దాలి

యాక్షన్ ప్లాన్ రూపొందించండి : జిల్లా కలెక్టర్



**కర్నూలు, అక్టోబర్ 23, ప్రభాతవార్త :**
కర్నూలును స్మార్ట్ సిటీ గా తీర్చిదిద్దడానికి సంబంధించి యాక్షన్ ప్లాన్ రూపొందించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మునిసిపల్ కమిషనర్ ను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో కర్నూలు స్మార్ట్ సిటీ కి సంబంధించి జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కర్నూలు నగరాన్ని స్మార్ట్ సిటీ గా తీర్చిదిద్దేందుకు చేపట్టాల్సిన పనులపై జాయింట్ కలెక్టర్, ఇతర శాఖల అధికారులతో చర్చించారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ రోడ్ల అభివృద్ధి, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్, నీటి సరఫరా వ్యవస్థ, పార్కుల అభివృద్ధి తదితర అంశాలకు సంబంధించి పూర్తి వివరాలతో యాక్షన్ ప్లాన్ రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు.. అభివృద్ధి పనుల కోసం కేంద్ర ప్రభుత్వ పథకాలు, ఇతరత్రా ఏ విధంగా నిధులను వినియోగించుకోవచ్చో కూడా ఈ యాక్షన్ ప్లాన్ లో పొందుపరచాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, ఆర్ అండ్ బి ఎస్ ఈ మహేశ్వర్ రెడ్డి, కర్నూలు నగర పాలక సంస్థ ఇంచార్జ్ ఎస్ ఈ శేష సాయి, ఇతర సిబ్బంది, నేషనల్ హై వే అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు సంస్మరణ వారోత్సవాలు

: వ్యాసరచన పోటీలు, అవగాహన సదస్సులు



**కర్నూలు, అక్టోబర్ 23, ప్రభాతవార్త :**
పోలీసు సంస్మరణ వారోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పోలీసులు విద్యాసంస్థల్లో వ్యాసరచన పోటీలు మరియు అవగాహన సదస్సులను నిర్వహించారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు పాఠశాలలు, కళాశాలల్లో "లైంగిక నేరాల నుండి మహిళలు మరియు పిల్లల రక్షణలో విద్యార్థుల పాత్ర" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోలీసులు అహర్నిశలు శ్రమిస్తూ సమాజ శాంతి భద్రతల కోసం పనిచేస్తూ, సంఘ విద్రోహ శక్తులతో పోరాడే క్రమంలో ప్రాణాలను త్యాగం చేస్తున్నారని అధికారులు పేర్కొన్నారు. పోలీసుల సేవలు, త్యాగాలు పట్ల ప్రతి ఒక్కరికీ అవగాహన కలగడం ఎంతో అవసరమని వివరించారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీయడం, పోలీసు శాఖ పట్ల స్ఫూర్తి, గౌరవం కలిగించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. పోటీలలో మెరుగైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేయనున్నారు. అనంతరం విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అమరుల త్యాగ నిరతిని స్మరించుకుంటూ వారికి శ్రద్ధాంజలి ఘటించారు.



# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం చేపడతాం

– మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

**ఆదోనిలీగల్, అక్టోబరు23, ప్రభాతవార్త;**
మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం చేపడతామని ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్, కౌన్సిలర్ మరియు వైఎస్సార్సీపీ స్టేట్ జాయింట్ సెక్రటరీ ఫయాజ్‌అహ్మద్‌లు పేర్కొన్నారు. గురువారం పార్టీ పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం తీసుకున్న మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకంగా ఆదోని పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు వద్ద కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వారు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతి దుకాణం, ప్రజల వద్దకు వెళ్లి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల జరిగే అనర్థాలను వివరించారు. మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ జరిగితే పేదలకు ఉచిత వైద్య విద్య, వైద్యం అందని పరిస్థితి నెలకొంటుందన్నారు. మన మెడికల్ విద్యను



కాపాడేందుకు సంతకం చేసి మద్దతు తెలపాలని వారు ప్రజలను కోరారు. ప్రజా ప్రయోజనాలను కాపాడే ఈ ఉద్యమంలో ప్రతిఒక్కరూ చేయి చేయి కలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

# రచ్చబండ కోటి సంతకాల కార్యక్రమం: మాజీ ఎమ్మెల్యే కాటసాని



**కోవెలకుంట్ల అక్టోబరు23, ప్రభాతవార్త;**
బనగానపల్లె నియోజకవర్గం..కోవెలకుంట్ల పట్టణం కాంపౌండ్ నందు రచ్చబండ కోటి సంతకాల కార్యక్రమాన్ని నిర్వహించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి బనగానపల్లె నియోజకవర్గ పరిశీలకుడు భూమా కిషోర్ కుమార్ రెడ్డి. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు వైయస్సార్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు చేసిన ప్రజలు, మహిళలు. విధానాన్ని కూటమి ప్రభుత్వం వెనక్కి తీసుకోకపోతే ఉద్యమ బాట పట్టనున్న వైయస్సార్ పార్టీ. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్యమందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద ప్రజలు 25 లక్షల రూపాయలు ఆరోగ్యశ్రీ పథకం ని ఏర్పాటు చేసిన నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేడు ఆరోగ్యశ్రీ పథకానికి తిలోదకాలు ఇచ్చిన కూటమి ప్రభుత్వంప్రైవేటు ఆసుపత్రులకు ఆరోగ్యశ్రీ నిధులు అందక ఆరోగ్య శ్రీ పథకాన్ని నిలిపివేసిన ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యాలు చంద్రబాబు నాయుడు మాటలను నమ్మి మోసపోయామంటున్న ప్రజలు చంద్రబాబు నాయుడుకి బుద్ధి చెబుతామంటున్న ప్రజలు పాల్గొన్న కోవెలకుంట్ల మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు బివి నాగార్జున రెడ్డి, వైస్ ఎంపీపీ షాజహాన్ బేగం, వైయస్సార్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అంబటి రవికుమార్ రెడ్డి, జిల్లా వైయస్సార్ పార్టీ ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు గువ్వల రామకృష్ణారెడ్డి, వైయస్సార్ పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ విభాగం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస నాయక్, వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి దిల్కా భాషా, మండల ప్రచార కార్యదర్శి అమడాల భాస్కర్ రెడ్డి, భీమీరెడ్డి ప్రతాప్ రెడ్డి, మండల పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షుడుచిక్కేపల్లి రామకృష్ణారెడ్డి, మండల మైనారిటీ అధ్యక్షుడు అక్బర్ భాష, బనగానపల్లె నియోజకవర్గం గ్రీవెన్సల్ అధ్యక్షుడు చిక్కేపల్లి ప్రసాద్ రెడ్డి, ,లింగి రామసుబ్బారెడ్డి, వైయస్సార్ పార్టీ మండల యువజన విభాగ అధ్యక్షుడు రాంభూపాల్ రెడ్డి, మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు జస్వంత్ రెడ్డి, వైఎస్సార్ పార్టీ నాయకుడు ధనికొండ నాగేష్ రెడ్డి, గుద్దేటి నాగేశ్వర్ రెడ్డి, గుద్దేటి సుధాకర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, రియాజ్, రమేష్, గోపిరెడ్డి నాగేశ్వర్ రెడ్డి, సమీర్, సుబ్బరాయుడు, అన్వర్ ఖాన్ , దశరథ రామిరెడ్డి, మధుబాబు, రఘు, మున్నా , నాగరాజు, నాగేంద్ర, కిషోర్, షరీఫ్, వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పార్టీకి.. చిత్తశుద్ధితో పని చేయాలి

– నూతన మండలాధ్యక్షులుగా ఎన్నికైన సురేష్‌నాయుడిని సన్మానించిన టీడీపీ ఇన్‌చార్జి

– పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపు

**మంత్రాలయం, అక్టోబరు23, ప్రభాతవార్త ;**
పార్టీకి చిత్తశుద్ధితో పని చేయాలని మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్. రాఘవేంద్రరెడ్డి అన్నారు. నూతనంగా కౌతాళం మండలాధ్యక్షులుగా ఎన్నికైన సురేష్‌నాయుడిని గురువారం మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి ఎన్. రాఘవేంద్రరెడ్డి, మంత్రాలయం సొసైటీ చైర్మన్ ఎన్. రామకృష్ణారెడ్డి సన్మానించారు. శాలువా, పూలమాలలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా టీడీపీ ఇన్‌చార్జి మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు నూతనంగా ఎన్నికైన కౌతాళం మండలాధ్యక్షులు చిత్తశుద్ధితో సేవ చేయాలన్నారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండలస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే తనదృష్టికి తీసుకురావాలన్నారు. వచ్చే స్థానిక సంస్థాగత ఎన్నికల్లో విజయం దిశగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. పదవులు పొందిన వారు అందరూ అన్ని వర్గాలను కలుపుకుని ముందుకు సాగాలన్నారు. పార్టీ కార్యక్రమాల్లో అందరూ మంచిగా సాగాలన్నారు. ఈ సందర్భంగా కౌతాళం టీడీపీ మండలాధ్యక్షులు చూడి సురేష్‌నాయుడు, ఉపాధ్యక్షులు కురువ వీరేష్, జనరల్ సెక్రటరీ వల్లూరి పట్టాభి (చిన్న అన్న, క్యాంపు), ఆర్గనైజింగ్ సెక్రటరీ సాద్రి బసవరాజు, నాగేంద్రరెడ్డి (గుండప్ప), బంటకుంట, కూరవి నాగిరెడ్డి (సులేకేరి), మండల కార్యదర్శిగా సన్నప్ప(చూడి), మాణిక్‌బాషా (కుంటనహాల్), ఈరన్న (పోతులయ్య, ఉరుకుంద), మండల కోశాధికారిగా



రామన్నగౌడ్(మరళి)లను వారు శాలువా వేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో సతీష్‌నాయుడు, టీబీ ఎల్ఎల్‌సీ చైర్మన్ టిప్పుసుల్తాన్, అడివప్పగౌడ్, సింగిల్ విండో చైర్మన్లు అల్లూరి వెంకటపతిరాజు, మారెప్ప, రామలింగ, టౌన్ అధ్యక్షులు డా. రాజానంద్, లక్కే గోవిందు, ఈరన్న, గిరి, ముక్కన్న, బసవరాజు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, టీడీపీ, ఐటీడీపీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# హుల్తి లింగేశ్వర స్వామి ఉత్సవాల్లో పాల్గొన్న.. ఎంపీ , ఎం.ఎల్.ఏ

**రూ.40 లక్షలు ఎంపీ నిధులతో నూతనంగా నిర్మిస్తున్న ఆలయ కల్యాణ మండపానికి భూమి పూజ చేసిన ఎంపీ, ఎం.ఎల్.ఏ**



**కర్నూలు అక్టోబర్ 23 ప్రభాతవార్త ప్రతినిధి:**
కర్నూలు జిల్లా పత్తికొండ మండలం పెద్ద హుల్తి గ్రామంలో జరుగుతున్న హుల్తి లింగేశ్వర స్వామి ఉత్సవాల్లో ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎం.ఎల్.ఏ కే.ఈ శ్యామ్ కుమార్ లు పాల్గొన్నారు... ఈ సందర్భంగా హుల్తి లింగేశ్వర స్వామి కి ఎంపీ, ఎం.ఎల్.ఏ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు... అనంతరం రూ.40 లక్షలు ఎంపీ నిధులతో నూతనంగా నిర్మిస్తున్న ఆలయ కల్యాణ మండపానికి వారు భూమి పూజ చేశారు... అంతకుముందు ఉత్సవాల్లో పాల్గొనేందుకు గ్రామానికి చేరుకున్న ఎంపీ, ఎం.ఎల్.ఏ లకు గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున్న స్వాగతం పలికారు...



# సి. క్యాంపు రైతు బజార్‌ను శుభ్రపరిచే కార్యక్రమం




**కర్నూలు అర్బన్ అక్టోబర్ 23 ప్రభాతవార్త;**
ప్రతి నెల చివరి వారములో ఒకరోజు క్లీనింగ్ లో భాగంగా సి క్యాంపు రైతు బజార్ కు శుక్రవారం సెలవు ప్రకటించినట్లు మార్కెటింగ్ శాఖ అధికారులు తెలిపారు. ప్రతి నెల ఒక్కరోజు వ్యాపారాలు నిలిపివేసి రైతు బజార్ మొత్తం శుభ్రపరచడం, బ్లీచింగ్ పౌడర్ చల్లటం, చెత్తా, చెదారాన్ని తరలించడం లాంటి వగైరా పనులలో భాగంగా రైతు బజార్ ను శుక్రవారం ఒకరోజు బందు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కరోజు రైతు బజార్ లో ఎలాంటి వ్యాపారాలు జరగవని, కావున రైతు సోదరులు, వినియోగదారులు ఈ విషయాన్ని గమనించగలరని తిరిగి శనివారం యధావిధిగా రైతు బజారు లో వ్యాపారాలు కొనసాగుతాయని మార్కెటింగ్ శాఖ అధికారులు తెలిపారు.

# నిరుపయోగంగా.. ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్

– ఇక్కడ కలుషిత నీరే .. విద్యార్థినులకు శుద్ధ జలాలు




**కోడుమూరు, అక్టోబర్ 23, ప్రభాతవార్త ః**
స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలల్లో కూటమి ప్రభుత్వం విద్యార్థులకు శుద్ధ జలాలను అందించేందుకు మంజూరు చేసిన ఆర్వో వాటర్ మినరల్ ప్లాంట్ నిరుపయోగంగా ఉంచడం గమనార్హం. విద్యార్థులకు శ్రేష్టమైన పరిశుభ్రమైన తాగు నీటిని అందించేందుకు ఇక్కడకు ప్రభుత్వం పంపిన వాటర్ ప్లాంట్‌ను ఒక గదిలో ఉంచారు కానీ దానిని విద్యార్థులకు ఉపయోగంలోకి పెట్టక పోవడం శోచనీయం. దీంతో ఇక్కడి ప్రధానోద్యాయుల నిర్వాహకంతో విద్యార్థులకు కలుషిత నీటినే అందిస్తున్నారు. ఇలాంటి నీటిని తాగితే విద్యార్థులకు అనారోగ్య సమస్యలు ఉత్పన్నమయ్యే పరిస్థితులు ఉన్నాయని విద్యార్థులు తల్లీదండ్రులు ఆందోళనచెందుతున్నారు. ప్రభుత్వం అందించిన వాటర్ ప్లాంట్‌ను ఎందుకు నిరుపయోగంగా ఉంచారనీ ఇక్కడి అద్యాపక బృందంను ప్రశ్నిస్తున్నారు.

# స్పెషల్ కంట్రోల్ రూమ్

: ప్రభుత్వ పథకాల పర్యవేక్షణ సెల్

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి



**కర్నూలు, అక్టోబర్ 23, ప్రభాతవార్త:**
ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు కావడంతో పాటు ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేందుకు కర్నూలు కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ (ఫిర్యాదుల విభాగం) రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను సందర్శించిన కలెక్టర్, విధులు నిర్వర్తించే సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆరోగ్యం, విద్య, సంక్షేమ హాస్టళ్లు, మహిళా శిశు సంక్షేమ శాఖ, శానిటేషన్ వంటి విభాగాల పథకాల అమలుపై నిరంతర పర్యవేక్షణకు ఈ కంట్రోల్ రూమ్ ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. ఫిర్యాదులను స్వీకరించి, వాటి సత్వర పరిష్కారానికి సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. సీఈఓ సెట్కూరు డా. కె. వేణుగోపాల్‌ను ఈ ప్రత్యేక కంట్రోల్ రూమ్ నోడల్ అధికారిగా నియమించినట్లు కలెక్టర్ వెల్లడించారు. కంట్రోల్ రూమ్ సిబ్బందికి శిక్షణను శుక్రవారం మధ్యాహ్నం మరియు శనివారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు ఆరోగ్యం, విద్య, సంక్షేమ హాస్టళ్లు, మహిళా శిశు సంక్షేమం, శానిటేషన్ సంబంధిత ఏవైనా సమస్యల కోసం టోల్ ఫ్రీ నంబర్ 1800-425-4299 కు సంప్రదించవచ్చని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వెంకట నారాయణమ్మ, సీఈఓ డా. కె. వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.